NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | గురువారం 27 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967



# నల్లవాగు మత్తడికి ముప్పు

పట్టించుకోకపోతే భారీ నష్టం!

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 26**

నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి శివారులోని నల్లవాగు మత్తడి భారీ వరద నీటితో ఉదృతంగా పొంగిపొర్లుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో వాగులోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో మత్తడిపై నీటి ప్రవాహం మరింత పెరిగింది. దీంతో ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న మత్తడికి ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్తడి నిర్మాణం పలు చోట్ల దెబ్బతినడంతో భారీ వరద ప్రవాహానికి పెద్దగండ్లు ఏర్పడుతున్నాయి. కుండీల గోడలు కూలిపోవడంతో పాటు బండరాళ్లు సైతం వరద ఉధృతికి కొట్టుకుపోతున్నాయి. మత్తడికి పలుచోట్ల గండ్లు ఏర్పడటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. వరద ఉధృతి మరింత పెరిగితే మత్తడి పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. నల్లవాగు మత్తడి ద్వారా వచ్చే నీటిపై పరిసర ప్రాంతాల్లోని రైతులు పంటల సాగుకు ఆధారపడుతున్నారు. మత్తడి కొట్టుకుపోతే వాగులో వాగులో వచ్చినట్టు వెళ్తూ సాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పంటలకు అవసరమైన నీటి లభ్యతపై ప్రభావం - మిగతా 2లో



# బోధన్‌లో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**ప్రజా జ్యోతి, బోధన్ ఆగస్టు26 :**

పవిత్ర ప్రవక్త హజ్రత్ మహమ్మద్ జన్మదినం పురస్కరించుకుని బోధన్ పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను బుధవారం ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు, చిన్నపిల్లలు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ?పట్టణంలోని ముఖ్య కూడళ్ల గుండా సాగిన ఈ ఊరేగింపులో ప్రవక్తను కీర్తిస్తూ నినాదాలు చేశారు. ?స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

# భీంగల్‌లో పుట్టగొడుగుల్లా హాస్పిటళ్లు.. పర్మిషన్లు ఉన్నాయా?

**బాల్కొండ ఆర్సి ప్రజా జ్యోతి ఆగస్టు 26**

నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలో ఇటీవలి కాలంలో కొత్త హాస్పిటళ్లు, క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయనే చర్చ ప్రజల్లో జరుగుతోంది. అయితే ఆయా వైద్య సంస్థలకు అవసరమైన అనుమతులు, రిజిస్ట్రేషన్లు ఉన్నాయా? అక్కడ సేవలందిస్తున్న వైద్యుల విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు నిజమైనవేనా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లకు రిజిస్ట్రేషన్, నియంత్రణకు ప్రభుత్వం నిబంధనలు అమలు చేస్తోంది. తెలంగాణలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ల రిజిస్ట్రేషన్‌కు 2022లో నిబంధనలు జారీ అయ్యాయి.




**అధికారులు తనిఖీలు చేయాలి**

భీంగల్ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటళ్లు, క్లినిక్‌లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ వివరాలు, వైద్యుల అర్హతలు, వైద్యుల రిజిస్ట్రేషన్ నంబర్లు, అవసరమైన ఇతర అనుమతులను సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

**సర్టిఫికెట్లపై స్పష్టత ఎప్పుడు?**

కొంతమంది వైద్యుల విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలపై అనుమానాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు అధికారిక రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. సర్టిఫికెట్లు నకిలీవా, అసలువా అనే విషయాన్ని అధికారిక ధృవీకరణ లేకుండా తేల్చడం సాధ్యం కాదు. అధికారుల నిర్లక్ష్యమే కారణమా సర్టిఫికెట్లు పరిశీలిస్తున్నట్ట

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు**

ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో హాస్పిటళ్ల అనుమతులు, తెలంగాణ మెడికల్ కౌన్సిలింగ్ లో రిజిస్ట్రేషన్లు ఉన్నట్టా లేనట్టా విదేశాల సర్టిఫికెట్లు సర్టిఫికెట్లతో వైద్యం అధికారుల కండ్లుగప్పి చెప్పేది ఒకటి చేసేది ఒకటి రిజిస్ట్రేషన్, వైద్యుల అర్హతలు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల తనిఖీలతోనే నిజానిజాలు వెలుగులోకి రావాలి



# పిచ్చి కుక్కల స్వైర విహారం

**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 26** మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ తాసిల్దార్ కార్యాలయం సమీపంలో బుధవారం సాయంత్రం రెచ్చి కుక్కలు స్వైర విహారం చేశాయి ఐదుగురు వ్యక్తులపై విచక్షణ రహితంగా దాడి చేసి కాటేశాయి గాయపడిన వారిని హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు తీవ్రంగా గాయపడిన ఒకరిని అంబులెన్స్ సహాయంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సాయంత్రం పూట ఒక్కసారిగా రెచ్చిపోయిన శనకాలు ఒకరి తరువాత ఒకరిపై వెనువెంటనే పలువురుని గాయపరచడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు





## ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు కృషి చేయాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన ఎమ్మెల్యే మదన మోహన్**



**ఎల్లారెడ్డి, ఆగస్టు -26(ప్రజా జ్యోతి )** ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు కృషి చేయాలి ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే మదన మోహన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు విషయమై ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వివరించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాల్లో ఎస్సీ, ఎస్టీ ప్రజలకు గ్రామస్థాయిలో కమ్యూనిటీ హాళ్లు ఎంతో అవసరమని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామ సమావేశాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఈ హాళ్లు ఉపయోగపడతాయని వివరించారు. ప్రతి మండలంలో అవసరమైన గ్రామాలను గుర్తించి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అవసరాలను పరిశీలించి కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం



**నిజాంసాగర్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం భారీగా కొనసాగుతోంది. బుధవారం ప్రాజెక్టు నీటిమట్టం 1401.48 అడుగులకు, నీటి నిల్వ 13.051 టీఎంసీలకు చేరుకున్నట్లు ఏఈఈ సాకేత్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1405 అడుగులు కాగా, మరో 3.52 అడుగుల మేర నీరు చేరాల్సి ఉంది.గత 24 గంటల్లో ప్రాజెక్టులోకి సగటున 2,450 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. అదే సమయంలో మొత్తం 208 క్యూసెక్కుల ఆవిరి మరియు లీకేజ్ రూపంలో నీరు బయటకు వెళ్లింది.గత ఏడాది ఇదే సమయంలో ప్రాజెక్టులో నీటిమట్టం 1404.68 అడుగులు, నీటి నిల్వ 17.340 టీఎంసీలుగా ఉండగా, ప్రస్తుతం 1401.48 అడుగుల వద్ద 13.051 టీఎంసీల నిల్వ ఉన్నట్లు వెల్లడించారు.ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సర్ పై గ్రామ సభలు - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-- అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ పిలుపు మద్నూర్/కామారెడ్డి ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియలో భాగంగా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోని గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా 27.08.2026న గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. విక్టర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,సర్ ప్రక్రియను పారదర్శకంగా, లోపాలు లేకుండా పూర్తి చేయడమే లక్ష్యమని అన్నారు. గ్రామ సభల్లో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ను బహిరంగంగా చదివి వినిపిస్తామని పేర్కొన్నారు.అదే విధంగా ఈ గ్రామ సభల్లో మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు,నివాసం మారినవారి - షిఫ్ట్ కేసుల వివరాలు, డబుల్ ఎంట్రీ అయిన ఓటర్ల గుర్తింపు వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను చదివి వినిపిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలను ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని వి. విక్టర్ కోరారు. తమ పేరులో తప్పులు, చిరునామా మార్పులు లేదా తొలగింపులకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే అక్కడికక్కడే అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఈ సభల్లో బి ఎల్ ఓ, సూపర్వైజర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది తో పాటు ఇతర అధికారులు పాల్గొని, నోటీసులు జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు విధానం గురించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పిస్తారని తెలిపారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో సరైన ఓటర్ జాబితా కీలకమని, అందుకే ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని వీఆర్వో విజ్ఞప్తి చేశారు.

## రేపల్లెవాడలో ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్



**ఎల్లారెడ్డి, ఆగస్టు -26(ప్రజా జ్యోతి )** రేపల్లెవాడ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మార్కింగ్ ను సర్పంచ్ సవిత సాయిరాం వేశారు. రేపల్లెవాడ గ్రామానికి చెందిన లబ్ధిదారులు కుమ్మరి లక్ష్మి, బెస్త శోభలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో అధికారులు, గ్రామ పాలకవర్గం వారి ఇళ్ల నిర్మాణ స్థలాలకు మార్కింగ్ ఇచ్చారు. తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిత సాయిరాం, ఉప సర్పంచ్ బెస్త నరేష్, పంచాయతీ కార్యదర్శి సిద్ధిరాములు, వార్డు సభ్యులు అంజవ్వ రవి, కుమ్మరి సంధ్య, ప్రవీణ్, పిట్ల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పిట్ల యాదయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా ఈద్ మిలాద్-ఉన్-నబీ వేడుకలు




**ఎల్లారెడ్డి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బుధవారం ఈద్ మిలాద్-ఉన్-నబీ పర్వదిన వేడుకలను స్థానిక ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ఉస్మానియా మజీద్ నుండి ముస్లిం సోదరులు భారీ ర్యాలీ ప్రారంభించి ర్యాలీ దర్గా వరకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా మైనారిటీ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చూపిన శాంతి, ప్రేమ, సోదరభావం, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, ఐక్యత, ఆరోగ్యం, అభివృద్ధిని నింపాలని, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సదర్ షేక్ గయాజుద్దీన్, ముక్రం, అహ్మద్, రఫీక్, నయీం, జలాల్, గఫర్, నజీబ్, ముస్లిం యూత్ ప్రెసిడెంట్ పర్వేజ్ రహమాన్, బాబే తదితర ముస్లిం సోదరులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తి మార్గంలో అడుగులు.. అంజనాద్రి నుంచి ఎల్లారెడ్డి వరకు పాదయాత్ర



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 26** నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుంచి ఎల్లారెడ్డి రామాలయం వరకు సెప్టెంబర్ 5న మహా పాదయాత్ర నిర్వహించనున్నారు.ఉదయం 8 గంటలకు అంజనాద్రి క్షేత్రంలో పాదయాత్ర ప్రారంభం కానుంది.శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మహా పాదయాత్రను ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో చేపట్టేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.అంజనాద్రి క్షేత్రం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర నర్సింగరావుపల్లి, వడ్డేపల్లి, మాగి, గోర్గల్, నిజాంసాగర్, సుల్తాన్‌నగర్, బొగ్గు గుడిసె కల్యాంపేట్ వీర హనుమాన్ దేవాలయం, రామలింగం బావి, మీదుగా ఎల్లారెడ్డి రామాలయం వరకు కొనసాగనుంది. మార్గమధ్యంలోని పలు గ్రామాలు, ఆలయాల మీదుగా భక్తులు పాదయాత్రగా తరలివెళ్లనున్నారు.ఈ విషయాన్ని అంజనాద్రి క్షేత్రస్థాపకులు కిషోర్ కుమార్ తెలిపారు.కులమతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాదయాత్రలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.పాదయాత్రలో భక్తులు 11 అడుగులు తమతో కలిసి నడిచి కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

## ఓటర్ల జాబితాపై నేడు గ్రామ సభ తహసీల్దార్ రేణుక చౌహాన్



**గాంధారి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి )** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా గాంధారి మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం (ఆగస్టు 27) ఉదయం 10 గంటలకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల అధ్యక్షతన, బీఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సభలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ గ్రామసభల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను బీఎల్ఓలు బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు జాబితాలో పేర్లు తొలగించబడిన భారత పౌరుల వివరాలను పరిశీలించనున్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించనున్నారు.అలాగే ఓటర్ల జాబితాలో తప్పులు, వివరాల్లో మార్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణలు చేసుకోవడం, అనర్హుల పేర్లు ఉంటే ఫారం-7 ద్వారా అభ్యంతరాలు తెలియజేసే విధానాన్ని ప్రజలకు వివరించనున్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని తహసీల్దార్ రేణుక చౌహాన్ కోరారు.

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**గాంధారి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి )** మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బుధవారం గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రమాదాల్లో గాయపడిన వారిని, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.మతు సంగం గ్రామానికి చెందిన స్థానిక ఉపసర్పంచ్ బుచ్చి స్వామి సోదరుడు, సోషల్ మీడియా సంజు ప్రమాదవశాత్తు కాళ్లకు గాయాలై విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న జాజాల సురేందర్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం గాంధారి మండల కేంద్రానికి చెందిన కుమ్మరి జనార్దన్ కుమారుడు భరత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు.అదేవిధంగా మతు సంగం గ్రామానికి చెందిన కల్లెంపేట్ మల్లయ్య ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**-- జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** ప్రతి ఓటరు ఓటరు జాబితాను పరిశీలించి అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కామారెడ్డి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో గురువారం, 27.08.2026న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాను బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు, జాబితాలోని వివరాలను ప్రజలకు తెలియజేస్తారని తెలిపారు.మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, నివాసం మారిన ఓటర్ల వివరాలు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓటర్ల వివరాలు, గైర్హాజరైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ సభల్లో చదివి వినిపిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు, గ్రామ ప్రజలు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరై ఓటరు జాబితాను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. తమ పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, పేరు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ సభల్లో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితర అధికారులు పాల్గొని నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, అభ్యంతరాల నమోదు, పరిష్కార విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు మరియు పునరావృత నమోదులను గుర్తించేలా ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కీలకమని, అందువల్ల 27.08.2026న నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు తప్పనిసరిగా హాజరై ఓటరు జాబితాను పరిశీలించి తమ అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ విజ్ఞప్తి చేశారు.

## నల్లవాగు మత్తడికి ముప్పు..

-మొదటిపేజీ తరువాయి

పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మత్తడి శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత మరమ్మతులు చేపట్టకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే నల్లవాగు మత్తడిని పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా మత్తడికి శాశ్వత మరమ్మతులు చేపట్టి పటిష్టం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎల్లారెడ్డి వీహెచ్ పీ బజరంగ్ దళ్ నూతన ప్రఖండ కమిటీ ఎన్నిక



**ఎల్లారెడ్డి, ఆగస్టు -26(ప్రజా జ్యోతి )** విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నూతన ఎల్లారెడ్డి ప్రఖండ కమిటీని ఇందూర్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ అధ్యక్షతన నియమించడం జరిగిందని ఆ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కమిటీ సభ్యుల ప్రఖండ కార్యదర్శి అవిటి బాలరాజ్, సహకార్యదర్శి భువనేశ్వర్, సత్సంగ్ ప్రముఖ్ పంతంగి కిరణ్, సహ ప్రముఖ్ జగదీష్, సామాజిక సమరసత ప్రముఖ్ పట్టెం కిషన్,బజరంగ్ దళ్ సంయోజక్ సందీప్, సహ సంయోజక్ అరుణ్, హర్షవర్ధన్, సేవా ప్రముఖ్ గోపి,సహ గోరక్షక్ ప్రముఖ్, నాయక్, ప్రకాష్, దుర్గా వాహిని సహ సంయోజిక శ్రీలక్ష్మి,బాల సంస్కార కేంద్ర ప్రముఖ్ మహాలక్ష్మి,నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులందరికీ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ అభినందనలు తెలియజేస్తూ, హిందూ ధర్మ పరిరక్షణ, హిందూ సంఘటన, సేవా కార్యక్రమాలలో మరింత చురుగ్గా పాల్గొని సంస్థను బలోపేతం చేయాలని కొరకు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డి, ఆగస్టు 26(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో సామాజిక న్యాయ యోధుడు బీపీ మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడు బీపీ మండల్ అని కొనియాడారు. భారతదేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల పరిస్థితులను అధ్యయనం చేసి వారికి సమాన అవకాశాలు కల్పించేందుకే బీపీ మండల్ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిషన్ కు బీపీ మండల్ అధ్యక్షత వహించి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన సిఫారసు సామాజిక న్యాయ చరిత్రలో మైలురాయిగా నిలిచిందన్నారు. బీపీ మండల్ ఆలోచన విధానం సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించాలని చెబుతుందని, అణగారిన, వెనుకబడిన వర్గాలకు విద్యా, ఉద్యోగ అవకాశాలు అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు బీపీ మండల్ చరిత్రను తెలుసుకొని తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, విద్యను ఆయుధంగా చేసుకొని సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యతో అభివృద్ధి, సమాన అవకాశాలతో సామాజిక న్యాయం, ఐక్యతతో బీసీల అభ్యున్నతి అనే లక్ష్యంతో ముందుకు సాగాలని, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహనీయుడు బీపీ మండల్ ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శి లింగమయ్య,ఉపాధ్యాయులు కనిరామ్, ఎల్లారెడ్డి అసెంబ్లీ బహుజన నేత మర్లు సాయిబాబు, బీసీ హాస్టల్ వార్డెన్ శ్యామ్, పోచయ్య, బాలచందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా 4గవ ఏఐటీయూసీ మాసభలు

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రం లోటరీ క్లబ్లో మహాసభలకు ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ హాజరై కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వము సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని మున్సిపల్ ఇతర రంగా కార్మికుల సమస్యలు ఏవున్న పరిష్కార దిశగా ముందుకెళ్తామని అదేవిధంగా కామ్రేడ్ నరసింహారెడ్డి, విగ్రహానికి నిర్మించాలని దానికి సహాయ సహకారాలు అందిస్తామని రెండో స్టేషన్లో మాట్లాడడం జరిగింది. కామారెడ్డి పరిధిలో మున్సిపల్ కావచ్చు ఇతర రంగాలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సమస్యలపై నిరంతరం పరిష్కారానికి కార్మికుల పక్షాన నిలబడతారని అన్నారు. నాలుగోవ 4 వ. జిల్లా మహాసభలో హామీ ఇవ్వడం జరిగింది. హామీ ఇచ్చిన కార్మికులు సంతోషంగా సన్మానించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పని భారం డ్రైవర్ల సమస్య పిఆర్సి. లాంటి అనేక సమస్యలు పరిష్కారానికి ముందుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి. ఎస్ బాలరాజు, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శ ఏఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి. వై ఓమయ్య, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఏఐటీయూసీ, నాలుగో మహాసభలు ముఖ్య అతిధులుగా విచ్చేసినటు వంటి కామారెడ్డి జిల్లా చైర్మన్ ఉప్ప ఉమారాణి శ్రీనివాస్ కి నాలుగో మహాసభలకు వచ్చి విజయవంతం చేసిన వారికి ప్రత్యేకంగా జిల్లా కమిటీ తరపున విప్లవ అభివందనాలు తెలియజేసు భవిష్యత్తులో కార్మికులకు కావలసిన చట్టాలకు కలిసే వేతనాలకు పెరిగిన ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను రైతు చట్టాలను అన్ని రంగాలను ప్రైవేటు కరించిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలను ప్రజాసంఘాలలో రాజకీయ పార్టీలను కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించాలని మహాసభల సందర్భంగా అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎస్. బాలరాజు జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి వై. ఉమయ్య, కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ నూతన కమిటీని ప్రకటించడం రెండో సెక్షన్లో జరిగింది. నూతన కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కమిటీ ప్రకటించడం జరిగింది జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులుగా. పి బాలరాజు. ఏఐటీయూసి జిల్లా అధ్యక్షులుగా బి . బాల్రాజ్ ప్రధాన కార్యదర్శిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా. ఎల్. దశరథ్. జిల్లా సహాయ కార్యదర్శులుగా ఎం లక్ష్మణ్. ఎండి ఖదీర్ సునీత. ఆముదాల గంగాధర్. జిల్లా ఉపాధ్యక్షులుగా. సిహెచ్ భీమ్. రామ్. దుబాస్ రాములు. రాజిరెడ్డి.. ఆర్ లక్ష్మణ్ జిల్లా కోశాధికారిగా. ఎండి రఫీ. కార్యవర్గ సభ్యులుగా 26 మందితో ఏఐటీయూసీ జిల్లా నూతన జిల్లా కమిటీని రాష్ట్ర నాయకత్వం రెండవ రోజు ప్రకటించడం జరిగింది. అదేవిధంగా కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాడాలని కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చినటు వంటి కార్మిక వ్యతిరేక కోడ్లను బిజెపి ప్రభుత్వం వెనక తీసుకోవాలని కనీసం మనిషి బతకడానికి సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26000 ఇవ్వాలని పిఎపిఎస్ఐ పని భద్రత అన్ని రంగాల్లో కల్పించాలని ప్రైవేటీకరించిన బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే రవాణా రంగాలను ఉపసంహరించుకోవాలని పెంచిన నిత్యవసర ధరలను తగ్గించాలని సమన పనికి సమన వేతన వివరాలు కార్మికుల సమగ్రమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను కార్మికులకు ప్రజలకు నెరవేర్చాలని విదేశీయులు ఉన్నటువంటి తలదానాన్ని తీసుకొచ్చి ప్రతి కార్మికుల అకౌంట్లో వేస్తానన్న డబ్బులను నరేంద్ర మోడీ ప్రభుత్వం వేయడంలో కార్పోరేట్ శిక్షలకు అనుకూలంగా ఉన్నారని అదేవిధంగా కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు రుణమాఫీ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని రైతులకు కలిస గిట్టుబాటు ధర పండించిన పంటలకు ధర ఎరువుల ధరలు పండించిన పంట ధరలు అయినా పండించిన పంటకు గిటుదరగల పిలిచారని విమాసభలో తీర్మానాలు చేయడం జరిగింది కార్మిక రంగాన్ని పెరిగిన ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు జోగు ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని నేను ఎడల భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యతని అదేవిధంగా రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని కార్మికులు పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలకు వెళితే నాణ్యతలేని భోజనం మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పెరిగిన ధరలు అనుగుణంగా వారికి ధరలు పెంచాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల 44 కోట్లను నాలుగు కోట్లుగా చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు వారన్నారు ఈ నూతన కమిటీని. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా పి బాలరాజు. జిల్లా అధ్యక్షులుగా బి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా. ఎల్ దశరథ్ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శులుగా సునీత . జి రాజిరెడ్డి. ఎం లక్ష్మణ్ జిల్లా అనుముల గంగాధర్. వారు ఎండి ఖదీర్ కార్యదర్శులుగా. ఉపాధ్యక్షులుగా దుబాస్ రాములు. సిహెచ్ భీమ్. బాజీ సునీత విజయలక్ష్మి.. కె. శ్రీనివాస్ జిల్లా కోశాధికారుగా ఎండి రఫీక్. కార్యవర్గ సభ్యులుగా కౌన్సిల్ ప్రకటించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన ఏఐటీయూసీ నాయకులు భవిష్యత్తులో కార్మికుల పట్ల అన్ని సంఘాలను కలుపుకొని ముందుకెళ్లాలని అనేక తీర్మానాలు చేయడం జరిగింది కామారెడ్డి కౌన్సిల్ 24 మందితో కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# మానవత్వమా... నీవెక్కడ?

సమాజంలో కొరవడుతున్న మానవతా విలువలు
మాయమవుతున్న మనిషితనం...
దిగజారుతున్న నైతిక ప్రమాణాలు
సాంకేతికత పెరిగినా... మానవ సంబంధాలు బలహీనమే
స్వార్థం, అసూయ, ఆర్థిక పోటీతో మారుతున్న జీవన విధానం
సహాయం చేయడంలో వెనుకడుగు... విమర్శించడంలో ముందడుగు
మనుషుల్లో కరుగుతున్న సహనం, ఓపిక, సేవా గుణం
మానవత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

**ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం** ఆధునిక ప్రపంచం వేగంగా మారుతోంది. విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో దేశం ముందుకు దూసుకుపోతోంది. చేతిలో స్మార్ట్‌ఫోన్, ప్రపంచాన్ని కళ్ల ముందుకు తెచ్చే ఇంటర్నెట్, క్షణాల్లో జరిగే సమాచార మార్పిడి మనిషి జీవితాన్ని సులభతరం చేశాయి. కానీ ఈ అభివృద్ధి మధ్య ఒక కీలకమైన ప్రశ్న నేడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది... "మానవత్వమా... నీవెక్కడ?"

ఒకప్పుడు గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ మనుషుల మధ్య అనుబంధాలు ఎంతో బలంగా ఉండేవి. ఒక ఇంట్లో కష్టం వస్తే మొత్తం గ్రామం అండగా నిలబడేది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం, అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించడం, బాధలో ఉన్నవారిని ఓదార్చడం సామాజిక బాధ్యతగా భావించేవారు. నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పక్కింట్లో ఏమి జరుగుతుందో కూడా పట్టించుకోని పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రోడ్డు ప్రమాదం జరిగితే బాధితుడిని ఆసుపత్రికి తరలించాల్సిన చోట కొందరు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తికి సహాయం చేయడం కంటే సంఘటనను చిత్రీకరించడం ముఖ్యమవుతున్న దృశ్యాలు మన సమాజం ఎటు వెళ్తోందో తెలియజేస్తున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత వైఫల్యం కాదు, సామాజిక విలువల క్షీణతకు నిదర్శనం.

నేటి సమాజంలో "నాకు ఏమి లాభం?" అనే ఆలోచన బలంగా వేళ్లూనుకుంటోంది. సేవ చేయడం, తోటి మనిషికి అండగా నిలవడం, కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడం వంటి విలువలు తగ్గిపోతున్నాయి. దోచుకోవాలి, దాచుకోవాలి, ఎదుటివాడిని మించి ఎదగాలి అనే స్వార్థపూరిత ధోరణి పెరుగుతోంది. ఫలితంగా మోసాలు, దగా, నమ్మకద్రోహాలు, ఆర్థిక నేరాలు అధికమవుతున్నాయి.

సామాజిక మాధ్యమాల ప్రభావం కూడా మానవ సంబంధాలపై గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. వేలాది మంది ఫాలోవర్లు, వందలాది మంది ఆన్‌లైన్ స్నేహితులు ఉన్నప్పటికీ నిజ జీవితంలో కష్టసమయంలో అండగా నిలిచే వారు చాలా తక్కువగా ఉంటున్నారు. కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గిపోవడం, పెద్దల పట్ల గౌరవ భావం క్షీణించడం, పిల్లలలో సామాజిక బాధ్యతల పట్ల అవగాహన తగ్గడం వంటి అంశాలు భవిష్యత్ తరాలకు ఆందోళన కలిగిస్తున్నాయి.

ఒకప్పుడు తల్లిదండ్రులు పిల్లలకు నిజాయితీ, దయ, కరుణ, సేవా గుణం వంటి విలువలను నేర్పేవారు. నేడు మార్కులు, ఉద్యోగాలు, సంపాదన, పోటీ ప్రపంచంలో గెలుపు వంటి అంశాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. విద్య పెరిగినా విలువలు పెరగకపోతే సమాజానికి ఆశించిన ఫలితం దక్కదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సహనం, ఓపిక, పరస్పర గౌరవం వంటి లక్షణాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. చిన్న చిన్న విషయాలకే గొడవలు, హత్యలు, ఆత్మహత్యలు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు పెద్దల మధ్య చర్చల ద్వారా పరిష్కారమయ్యే సమస్యలు నేడు పోలీస్ స్టేషన్లు, కోర్టుల వరకు వెళ్తున్నాయి. క్షమించే గుణం కంటే ప్రతీకార భావన ఎక్కువగా కనిపిస్తోంది.

అయితే సమాజంలో మానవత్వం పూర్తిగా అంతరించిపోలేదు. వరదలు, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు జరిగినప్పుడు అనేక మంది యువకులు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకుంటున్నాయి. రక్తదానం, అవయవదానం, అన్నదానం, విద్యా సహాయం వంటి కార్యక్రమాలు మానవత్వం ఇంకా సజీవంగా ఉందని నిరూపిస్తున్నాయి. తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి సమాజ సేవ చేస్తున్న వారు నేటికీ ఉన్నారు.

మానవత్వాన్ని తిరిగి బలపరచాలంటే మార్పు ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలి. పిల్లలకు మంచి సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, తోటి మనిషి పట్ల ప్రేమ, సమాజం పట్ల బాధ్యత నేర్పించాలి. పాఠశాలల్లో విలువల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. సేవా కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేయాలి. మానవత్వం అనేది పుస్తకాలలో చదివే విషయం కాకుండా ఆచరణలో చూపించాల్సిన విలువ అనే అవగాహన పెంచాలి. డబ్బు, హోదా, అధికారం మనిషికి గుర్తింపు తీసుకురావచ్చు. కానీ ప్రేమ, దయ, కరుణ, సహాయం చేసే గుణం మాత్రమే అతడిని నిజమైన మనిషిగా నిలబెడతాయి. మన చుట్టూ ఉన్న వారి కష్టాలను అర్థం చేసుకుని, అవసరమైనప్పుడు చేయూతనిస్తేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.

నేడు మన సమాజానికి అత్యవసరంగా కావలసింది కొత్త సాంకేతికత కాదు, కొత్త భవనాలు కాదు, కొత్త సంపద కూడా కాదు... మళ్లీ మనుషులను మనుషులుగా చూసే మానవత్వం. ప్రతి మనిషి హృదయంలో దయ, కరుణ, సేవా భావం మేల్కొన్న రోజునే ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది.

"మానవత్వం ఉన్న చోటే నిజమైన సమాజం ఉంటుంది... మనిషితనం ఉన్న చోటే మనుగడకు అర్థం ఉంటుంది.

# ఏ కె ఎఫ్ ఐ జాతీయ న్యాయ నిర్ణేత పరీక్షలో సత్తా చాటిన ముప్కాల్ పీఈటీ సాయిలు



**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 26** ముగ్గురికి జాతీయ అర్హత అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏ కే ఎఫ్ ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జూన్ 8 నుండి 11వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ న్యాయ నిర్ణేత పరీక్షలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు వ్యాయామ ఉపాధ్యాయులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాకు చెందిన అనురాధ పీడీ, జ్యోతి పీడీ, సాయిలు పీఈటీ ఈ పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణులై జాతీయ స్థాయి కబడ్డీ న్యాయ నిర్ణేతలుగా అర్హత పొందారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అంద్యాల లింగయ్య, కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి మరియు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు వారిని ఘనంగా అభినందించారు. జిల్లా నుండి జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతలుగా ఎంపిక కావడం గర్వకారణమని, కబడ్డీ క్రీడ అభివృద్ధికి వీరు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ముప్కాల్ నుంచి జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతలుగా అర్హత సాధించడం పట్ల భూదేవి ఇండోర్ స్టేడియం ముప్కాల్ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు ప్రదీప్, హరీష్, ఇల్యాస్, సునీల్, శ్రీనివాస్ మరియు క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులుహర్షం వ్యక్తం చేశారు.

# ఎండు గంజాయి ముఠాపై పోలీసుల దాడులు

### గంజాయి విక్రాయ దారి నుంచి 40 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం




**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 26** బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న 31 మందిపై కేసు నమోదు చేసినట్లు బాల్కొండ ఎస్ఐ శైలేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వన్నెల్ బి వరద కాలువ పైన గంజాయి సేవిస్తున్నారనే సమాచారం మేరకు బాల్కొండ పోలీసులు అక్కడికి చేరుకుని, 18 మందిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడ గంజాయి విక్రయించడానికి వచ్చిన ఒక వ్యక్తిని కూడా పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 40 గ్రాముల ఎండు గంజాయి చిన్నచిన్న జిప్ లాక్ కవర్లకి సంబంధించిన ప్యాకెట్లను, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శైలేందర్ తెలిపారు. గంజాయి విక్రయించే వ్యక్తిని రిమాండ్ కు తరలించి,గంజాయి సేవించిన వ్యక్తులను డి అడిక్షన్ సెంటర్లకు పంపే దిశగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శైలేందర్ పేర్కొన్నారు.

**బాల్కొండ మండల కేంద్రంలో 13 మంది**

మండల కేంద్రంలోని మల్లన్న గుట్ట దగ్గర గంజాయి తాగుతున్నరానే సమాచారం మేరకు బాల్కొండ పోలీసులు అక్కడికి చేరుకొని అక్కడ గంజాయి తాగుతున్న 13 మందిని పట్టుకున్నట్లు బాల్కొండ ఎస్ ఐ తెలిపారు. అనంతరం వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపే దిశగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శైలేందర్ పేర్కొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జెడ్పిటిసి

--ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు



**సదాశివనగర్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** మర్కల్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మలిదశ ఉద్యమకారుడు అశోక రెడ్డి. నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు గృహప్రవేశ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఏలేటి భూమిరెడ్డి. సీనియర్ నాయకుడు బద్దం నర్సారెడ్డి. వీరయ్య గ్రామ టిఆర్ఎస్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన యువ నాయకుడికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి, ఆగస్టు -26(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం సోమర్యాగడ్ తండాకు చెందిన యువ నాయకుడు అజ్మీర నగేష్ నాయక్ గత కొన్ని రోజుల క్రితం పాముకాటుకు గురై అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్ బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. నగేష్ నాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నగేష్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన గ్రామ నాయకులు





**బిచ్కుంద ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గా గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా లబ్ధిదారులు ప్రియదర్శన్ని విశ్వజిత అల్లంవార్ మరియు పార్వట్బాయ్ దత్తు ఈబిత్వర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ నాయకులు గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహాల పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మందికి ప్రయోజనం చేకూరుస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అశోక్ రావు జూబ్రే. గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె , ఉపసర్పంచ్ అంజలి ప్రలాడ్ సూర్యవంశీ , వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ప్రలాడ్ సూర్యవంశీ. నాయకులు బాలు షిండే. తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓటర్ల జాబితాపై ప్రత్యేక గ్రామసభలు

--కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి.



**సదాశివ నగర్, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా సదాశివనగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు అనగా గురువారం (ఆగస్టు 27) ఉదయం 10 గంటలకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నారు కావున గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల అధ్యక్షతన, బీఎల్ఓలు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సభలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లపాల్ రెడ్డి తెలిపారు. ఈ గ్రామసభల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను బీఎల్ఓలు బహిరంగంగా చదివి వినిపించడంతో పాటు జాబితాలో పేర్లు తొలగించబడిన భారత పౌరుల వివరాలను పరిశీలించనున్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించనున్నారు. అలాగే ఓటర్ల జాబితాలో తప్పులు, వివరాల్లో మార్పులు ఉంటే ఫారం-8 ద్వారా సవరణలు చేసుకోవడం, అనర్హుల పేర్లు ఉంటే ఫారం-7 ద్వారా అభ్యంతరాలు తెలియజేసే విధానాన్ని ప్రజలకు వివరించనున్నారు. గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మీ మీ గ్రామాల్లో హాజరై ప్రత్యేక గ్రామసభల ద్వార ఓటర్లు తప్పులను సరి చేసుకోవాలని కోరారు.

# కొండాపై వేటు సాధ్యమేనా



**హైదరాబాద్, వరంగల్ :** తెలంగాణ కాంగ్రెస్ రాజకీయంలో దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబం వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గం మధ్య సాగుతున్న అంతర్గత సమరం ఒక్కసారిగా తారాస్థాయికి చేరింది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆయన కుటుంబ సభ్యులపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు చేయడం, రాబోయే ఎన్నికల్లో పరకాల సీటుపై సీఎం చేసిన వ్యాఖ్యలను సవాలు చేస్తూ విమర్శలు గుప్పించడంతో మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ పరిణామంతో కాంగ్రెస్ అధిష్టానం ఇక ఎంతమాత్రం సహించే ప్రసక్తే లేదనే స్పష్టమైన సంకేతాలను పంపింది. ఆమె తనకేం సంబంధం లేదని సమాచారం పంపినా పరిగణనలోకి తీసుకోవడం లేదు. కొండా కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన మాజీ ఓఎస్డీ ఎన్. సుమంత్ చుట్టూ చట్టపరమైన ఉచ్చు వేగంగా బిగుస్తుండటం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. గతంలో డెక్కన్ సిమెంట్స్ ప్రతినిధులను బెదిరించిన వ్యవహారంలో ఓఎస్డీ పదవి నుంచి తొలగించబడిన సుమంత్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఃబొా సెక్షన్ 109 కింద హత్యాయత్నం కేసు నమోదు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. సుస్మితా పటేల్ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే పాత ఘటనపై పోలీసులు ఇంత వేగంగా స్పందించి కేసు నమోదు చేయడం వెనుక, కొండా నెట్‌వర్క్‌ను చట్టపరంగా ఇరకాటంలో పడేసే పక్కా వ్యూహం ఉందనే ప్రచారం బలపడుతోంది. మరోవైపు ఉమ్మడి వరంగల్ , ఇతర జిల్లాలకు చెందిన సుమారు 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలని బహిరంగంగా డిమాండ్ చేయడం కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలకు అద్దం పడుతోంది. డిసిప్లినరీ కమిటీ ద్వారా నోటీసు ఇచ్చి వివరణ కోరడం, అదే సమయంలో పోలీసు యంత్రాంగం ద్వారా అవినీతి, అక్రమ సెటిల్‌మెంట్ల ఆరోపణలపై లీగల్ విచారణ వేగవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ అగ్రనాయకత్వం డబుల్ స్ట్రోక్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఈ వరుస పరిణామాలు కేవలం వ్యక్తగత విభేదాలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ పార్టీ అంతర్గత ఆధిపత్య పోరును ప్రతిబింబిస్తున్నాయి. గతంలో సినీ ప్రముఖుల విడాకులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ఇతర మంత్రి సహచరులతో ఏర్పడిన వైరుధ్యాలు, ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రిపైనే కూతురితో ఘాటు వ్యాఖ్యలు చేయించడం వంటి వరుస తప్పులు కొండా సురేఖ పొలిటికల్ గ్రాఫ్‌ను దెబ్బతీశాయి. దీంతో ఆమె బిసి వర్గానికి చెందిన నాయకురాలనే వెసులుబాటును కూడా అధిష్టానం ఈసారి పరిగణనలోకి తీసుకునే పరిస్థితి లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వరంగల్ రాజకీయాల్లో కొండా దంపతులకు స్వయంకృత ప్రతిపత్తి ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి అధిష్టానం పూర్తి అండదండలు ఉండటంతో ఈసారి కొండా కుటుంబానికి తప్పించుకునే మార్గాలు మూసుకుపోతున్నాయి. పొలిటికల్‌గా షోకాజ్ నోటీసులు, లీగల్‌గా ఓఎస్డీ సుమంత్‌పై కేసులు, పార్టీపరంగా ఎమ్మెల్యేల వ్యతిరేకత?ఈ మూడు వైపుల నుంచి వస్తున్న ఒత్తిడితో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసే దాకా లేదా రాజీనామా చేయించే దాకా ఈ ‘ఆట’ ఆగదనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి

**బీసీ కార్డు కాపాడుతుందా**

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ, ఆమె కుటుంబ వ్యవహార శైలిపై మొదలైన వివాదం ఇప్పుడు అత్యంత సున్నితమైన సామాజిక, బీసీ సమీకరణాల మలుపు తీసుకుంది. తన కుమార్తె కొండా సుస్మితా పటేల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ కేటాయింపులపై చేసిన ఆరోపణల తర్వాత, తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సురేఖ.. తనకు ఉన్న ఏకైక , బలమైన బీసీ కార్డ్ ను బయటకు తీశారు. క్యాబినెట్‌లోని సీనియర్ బీసీ మహిళా మంత్రిగా ఉన్న తనపై 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి దాడి చేయించడాన్ని బీసీల వేధింపుగా చిత్రీకరించే ప్రయత్నం సురేఖ చేస్తున్నారు. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని సురేఖ అంటున్నారు. అంతటితో ఆగకుండా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ జెండా మోసిన తమ కుటుంబాన్ని, ఓట్ల శాతం ఎక్కువగా ఉన్న బీసీ వర్గాన్ని తగ్గించేందుకే ఈ కుట్ర జరుగుతోందనే సంకేతాలను కేడర్‌లోకి పంపేలా ఈ వ్యూహం ఉంది.పిల్లలు చేసిన వ్యాఖ్యలకు తల్లిగా నన్ను టార్గెట్ చేయడం బీసీ నాయకత్వాన్ని అణచివేసే కుట్రలో భాగమే అన్న సంకేతాలు ఇవ్వడమే కొండా దంపతుల వ్యూహంగా కనిపిస్తోంది. ఈ బీసీ సెంటిమెంట్ అస్త్రం కొండా సురేఖను పదవి నుంచి కాపాడగలదా అంటే.. ప్రస్తుతానికి అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఈసారి కొండా సురేఖను కాపాడే పరిస్థితి లేదు, సీఎంపై వ్యాఖ్యలు పార్టీ లైన్ దాటాయి అని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. స్వయంగా పీసీసీ అధ్యక్షుడే ఈ రకమైన తీవ్రమైన వ్యాఖ్య చేయడం ద్వారా, అధిష్టానం ఇప్పటికే కొండా సురేఖ విషయంలో ఒక కఠినమైన నిర్ణయానికి వచ్చిందని స్పష్టమవుతోంది.మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదాన్ని కేవలం వ్యక్తిగత విమర్శగా చూడకుండా పార్టీ క్రమశిక్షణ సమస్యగా మార్చడంలో విజయవంతమయ్యారు. ప్రెస్మీట్‌లో ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు . పార్టీ నిర్ణయమే ఫైనల్ అన్నారు. రేవంత్ సోదరుడి భూములపై సుస్మిత నేరుగా దాడి చేయడం వల్ల, సురేఖకు కేబినెట్‌లో కొనసాగే అర్హత లేదని రేవంత్ అనుకూల ఎమ్మెల్యేలు ఇప్పటికే ప్రెస్మీట్ పెట్టారు. పైగా, కాంగ్రెస్ హైకమాండ్ , ఏఐసీసీ కూడా ప్రభుత్వం సుస్థిరంగా సాగాలంటే సీఎం ప్రాధాన్యతకే మొగ్గు చూపుతాయని చెప్పాల్సిన పని లేదు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమీకరణాలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో బీసీల ప్రాతినిధ్యం, సమాన అవకాశాలను కాపాడటానికి మహేశ్ కుమార్ గౌడ్ ఇప్పటికే పీసీసీ చీఫ్‌గా ఉన్నారు. అందువల్ల సురేఖను కేబినెట్ నుంచి తప్పించినా, అది కాంగ్రెస్ మొత్తం బీసీలకు వ్యతిరేకం అనే ముద్ర పడకుండా అధిష్టానం కవర్ చేసుకోగలదు. కొండా సురేఖ బీసీ కార్డును ఎంత గట్టిగా పట్టుకున్నప్పటికీ, పార్టీ డిసిప్లినరీ కమిటీ తుది నివేదిక వచ్చాక ఏఐసిసి ఇచ్చే ఆదేశాలే ఆమె రాజకీయాన్ని తేలుస్తాయి. కొండా సురేఖకు మిగిలిన ఏకైక మార్గం.. తన కుమార్తె వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తూ, పీసీసీ, సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడం లేదా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండటం. లేనిపక్షంలో, బీసీ సెంటిమెంట్ ఎంత పండించినప్పటికీ.. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకత్వం ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించి, పార్టీపరంగా సైడ్ చేయడమే తదుపరి పరిణామంగా మారబోతోం

# తాగినోళ్లకు తాగినంత



**అదిలాబాద్:** మిగతా వాటి విషయంలో ఎలా ఉంటారో తెలియదు కానీ.. తాగే బ్రాండ్ల విషయంలో మందుబాబులు ఒక క్లారిటీతో ఉంటారు. ఎందుకంటే వాళ్లకు నచ్చిన బ్రాండ్ తాగితేనే కిక్. లేకపోతే వారి కోపం తారస్థాయికి చేరుతుంది. తిక్క రేగితే ప్రభుత్వాన్ని కూడా మార్చగలరు. ఎందుకంటే వాళ్లకు తాగే విషయంలో.. తాగే మందు కిక్కు ఎక్కించే విషయంలో ఏ మాత్రం కాంప్రమైజ్ కారు.అప్పట్లో జగన్ ప్రభుత్వం ఏపీలో అధికారంలో ఉన్నప్పుడు తిక్క తిక్క బ్రాండ్లు మొత్తం మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఆ చెత్త బ్రాండ్ల మందు తాగలేక.. ఇతర బ్రాండ్లను రాష్ట్రంలోకి తీసుకొచ్చే అవకాశం లేక మందు బాబులు పడ్డ ఇబ్బందులు మామూలువి కావు. ఆంధ్ర సరిహద్దులో ఉండే తెలంగాణ ప్రాంతాల నుంచి మందుబాబులు మందు కొనుగోలు చేసి తీసుకెళ్లేవారు. అయితే ఈ వ్యవహారానికి అడ్డు కట్టడానికి ఏపీ పోలీసులు ప్రత్యేకంగా చెక్పోస్టులు ఏర్పాటు చేసే వారంటే.. నాడు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. చివరికి వారు కోరుకున్న బ్రాండ్ల మద్యం అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్నికల ప్రచారంలో నాటి టిడిపి అధ్యక్షుడు చంద్ర బాబు చెప్పారు అంటే.. మందుబాబులు బ్రాండ్లకు ఇచ్చే విలువ ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.మద్యం వినియోగంలో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలలో తెలంగాణలో కూడా మద్యం వినియోగం అధికంగా ఉంది. ఒకప్పుడు అకేషనల్ గా మాత్రమే చాలామంది తాగేవారు. ఇప్పుడు ఒక అలవాటుగా తాగడాన్ని మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లోకి కొత్త కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలో తెలంగాణ మార్కెట్లోకి చీతా.. టైగర్.. రెడ్ హార్స్ వంటి బ్రాండ్లు అందుబాటులోకి రాబోతున్నాయి. మార్కెట్లో ఏకంగా 121 కొత్త మద్యం బ్రాండ్లను తీసుకురావడానికి ఎక్సైజ్ శాఖకు దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 18 కంపెనీలు ఈ దరఖాస్తులు సమర్పించాయి. ఈ బ్రాండ్ల సరఫరాకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. ఇక కొత్త బ్రాండ్ల జాబితాలో ఆ బెస్ట్.. బర్గర్.. టైగర్.. రెడ్ హార్స్.. బుటానిస్.. సీయోక్ బింగో.. కాకావిస్.. డాన్ గ్లాంగ్ వంటి బీర్లతోపాటు.. విస్కీ.. బ్రాందీ వంటి వాటిలో కూడా మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రాబోతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో మద్యం సిండికేట్ వల్ల చాలా ప్రాంతాలలో కొన్ని కంపెనీలకు సంబంధించిన బీర్లు.. విస్కీ.. బ్రాందీ అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం కూడా ఈ సిండికేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొత్త బ్రాండ్లు అందుబాటులోకి వస్తే మందుబాబులు ఏ విధంగా స్వీకరిస్తారనేది చూడాల్సి ఉంది. సాధారణంగా తెలంగాణ రాష్ట్రంలో మందుబాబులు బ్రాండ్లకు విపరీతమైన ప్రియారిటి ఇస్తారు. ఆమధ్య తమ కోరుకున్న బ్రాండ్ బీర్లు అందుబాటులో లేవని తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మద్యం షాపులు ఎదుట మందుబాబులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ కొత్త బ్రాండ్లను తీసుకువచ్చి మందుబాబుల ఆగ్రహానికి ప్రభుత్వం గనుక గురైతే అప్పుడు పరిస్థితి వేరే విధంగా ఉంటుంది అందువల్లే బ్రాండ్ల విషయంలో రేవంత్ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

## మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం.

**ఘనంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు**



**హ్వాళగుంద :** మహ్మద్ ప్రవక్త బోధనలు సర్వమానవాళికి అనుసరణీయమని పలువురు వక్తులు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజైన మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా రాజనగర్,శాలి మసీదు నుంచి పెద్దలు,యువకులు, చిన్నారులు కలిసి కట్టుగా పురవీధుల్లో ఉరిగింపు వెళ్లి ఈద్గా వద్దకు చేరుకుని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త దాతృత్వం,కరుణ ధార్మిక చింతన సర్వమానవాళి ఐక్యమత్యాని ఆకాంక్షించారని చెప్పారు.మానవాళి ధర్మమార్గంలో,సత్యమార్గంలో నడుచుకునేలా ప్రవక్త ప్రభోధించారన్నారు. అనంతరం ఒకరినొకరు మిలాద్ ఉన్ నబి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫక్రుద్దిన్ సాబ్,ఫజల్ సాబ్,శాలి మస్తాన్,షబ్బీర్,రహంతుల్లా,ఖాసిం,ఖలందర్, హబిబుల్లా,కైఫ్,టిప్పు,వలి భాష, సాయి బీష్ హుస్సేన్ పీరా మహబూబ్ భాష,జావిద్, మౌలా సాబ్,హుసేన్ పీర, సుభాన్,జిలాన్, దాదావలీ,సాబ్ హుసేన్,అమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నగర్‌లో డ్రైనేజీ పనుల పరిశీలన...



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 26 :** బోధన్ పట్టణంలోని 35వ వార్డు సరస్వతి నగర్‌లో జ్ఞాన వాటిక స్కూల్ పక్కన, పోచమ్మ గుడి సమీపంలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను వార్డు కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి తో కలిసి చైర్ పర్సన్ తూము పద్మ పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని ఆమె పేర్కొన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. 35వ వార్డుతో పాటు పట్టణంలోని అన్ని వార్డుల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ ఛైర్పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## 65 ఏళ్ల జ్ఞాపకాలకు.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**ఏఆర్పీ క్యాంప్‌లో సెప్టెంబర్ 6న ఘనంగా నిర్వహణ.**



**ఎడపల్లి, ఆగస్టు 26 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పాఠశాల 65 ఏళ్ల చరిత్రను, విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సెప్టెంబర్ 6న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. 1959 నుంచి 2023 వరకు ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన అన్ని బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులను ఈ సమ్మేళనానికి ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోనున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి స్నేహితులను పలకరించడంతో పాటు, పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను నెమరువేసుకోనున్నారు. అప్పటి ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాలను గుర్తుచేసుకుంటూ, విద్యార్థి దశలోని అనుభవాలను పరస్పరం పంచుకోనున్నారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందించగల సహకారంపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు తోట రాజశేఖర్, కొమరయ్య మాట్లాడుతూ 1959 నుంచి 2023 వరకు ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతి పూర్వ విద్యార్థి సెప్టెంబర్ 6న జరిగే సమ్మేళనానికి తప్పక హాజరై, ఈ చారిత్రాత్మక వేడుకను విజయవంతం చేయాలని కోరారు. 65 ఏళ్ల అనుబంధాలను మరోసారి ఒకే వేదికపైకి తీసుకురానున్న ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు.. ఆరుగురు స్పాట్ డెడ్**


**హైదరాబాద్ :** హైదరాబాద్– విజయవాడ హైవేపై కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఘోర ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో 20 మందికి తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.హైదరాబాద్– విజయవాడ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వాహనాన్ని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి ఏలూరుకు అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బయల్దేరింది. బస్సుకు ఇద్దరు డ్రైవర్లు ఉండగా.. సూర్యాపేటకు చేరుకోగా డ్రైవర్ ఛేంజ్ అయ్యారు. ఆ తర్వాత బస్సు బయల్దేరగా.. కోదాడ మండలం దుర్గాపురం స్టేజీ సమీపంలోకి చేరుకోగానే ముందు ఐరన్ రాడ్లతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. బస్సు రైట్ యాక్సిడెంట్ కాకా.. ఐరన్ రాడ్లు బస్సులోపలికి దూసుకెళ్లాయి. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లతో కలిపి మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొన్నారు. సహాయక చర్యలు చేట్టి తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు విషమంగా ఉన్నవారిని మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఇతర ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు, మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు



**హైదరాబాద్ :** ఏడేళ్ల విరామం అనేది చిన్న విషయం కాదు, ముఖ్యంగా విస్తృతంగా వాణిజ్యం చేసుకుంటూ, సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా తరచుగా విభేదించే రెండు పొరుగు దేశాలైన భారత్, చైనాల విషయంలో ఇది మరింత ముఖ్యమైనది. ఇప్పుడు, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత పర్యటనపై వార్తలు వస్తున్నాయి. ఆయన సెప్టెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కానున్నారు. ఆయనతో పాటు సుమారు 400 మంది అధికారులతో కూడిన ఒక పెద్ద ప్రతినిధి బృందం రావచ్చని సమాచారం. హోటళ్లను సమీక్షిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పర్యటన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. అయినప్పటికీ, షీ భారతదేశానికి వస్తున్నారని బీజింగ్ ఇంకా ప్రకటించలేదు. సన్నాహాలు ఇంత విస్తృతంగా ఉంటే, ప్రకటనలో ఎందుకీ ఆలస్యం? చివరి నిమిషం వరకు చైనా తన వ్యూహాలను గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తోందా? లేక మోదీ, షీల మధ్య ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అజెండా ఇంకా ఖరారు కాలేదా? మీడియా నివేదికల నుంచి వస్తున్న కొన్ని వార్తల తర్వాత ఈ ప్రశ్నలు మరింత పెద్దవిగా మారాయి. జిన్‌పింగ్ చివరిసారిగా 2019 అక్టోబర్‌లో భారతదేశాన్ని సందర్శించారు. ఆయన మహాబలిపురంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు . సముద్ర తీరంలో ఇద్దరు నాయకులు ఉన్న ఫోటోలు వార్తల్లో ప్రముఖంగా నిలిచాయి. అప్పటి వాతావరణం భిన్నంగా ఉండేది. కొన్ని నెలల తర్వాత, గాల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణలో భారత, చైనా సైనికులు మరణించారు. సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరు దేశాలు భారీ సంఖ్యలో సైనిక బలగాలను మోహరించాయి. చైనా యాప్‌లపై భారత్ కఠిన చర్యలు చేపట్టింది. పెట్టుబడులు, వాణిజ్యం కూడా కష్టంగా మారాయి. అక్టోబర్ 2024లో గస్తీలు , దళాల ఉపసంహరణపై కొంత ఒప్పందం కుదిరింది. చర్చలు పునఃప్రారంభమయ్యాయి, కానీ సంబంధాలలో ఏర్పడిన చీలిక మాత్రం నయం కాలేదు. ఇప్పుడు, ఒకవేళ షీ భారతదేశానికి వస్తే, ఆయన విమానం కేవలం ఒక విదేశీ అతిథిని మాత్రమే తీసుకురాదు. అది తనతో పాటు ఏడేళ్ల ఉద్రిక్తతను, గాల్వాన్ లోయ జ్ఞాపకాలను, భవిష్యత్తుపై ఎన్నో ఆశలను కూడా తీసుకువస్తుంది.ప్రపంచ వాణిజ్యం చుట్టూ ఒక కొత్త ఘర్షణ మొదలవుతోంది. అమెరికా ఒత్తిడి పెరిగింది. చైనా కొత్త మార్కెట్లను, బలమైన భాగస్వాములను కోరుకుంటోంది. భారతదేశం ఒక ప్రధాన ప్రపంచ మార్కెట్ , గ్లోబల్ సౌత్‌కు బలమైన గొంతుకగా కూడా మారింది. భారతదేశంతో ఘర్షణలు కొనసాగించడం చైనాకు కూడా ప్రయోజనకరం కాదు, ముఖ్యంగా అది బహుముఖంగా ఆర్థిక, వ్యూహాత్మక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో. అందుకే షీ సంభావ్య పర్యటన ఆకస్మిక స్నేహ సంకేతం కాదు. అది చైనాకు ఒక అవసరం కావచ్చు. అయితే, తన సంబంధాలను చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్న ఏకైక దేశం చైనా మాత్రమే కాదు. సరిహద్దులో నిరంతర ఉద్రిక్తతను భారత్ కూడా కోరుకోవడం లేదు. దీర్ఘకాలిక సైనిక మోహరింపులు ఖర్చుతో కూడుకున్నవి. వాణిజ్య అనిశ్చితి భారతీయ కంపెనీలపై కూడా ప్రభావం చూపుతుంది ఇద్దరూ సంభాషణ కోరుకుంటున్నారు. తేడా ఒక్కటే, ఇద్దరూ తమ తమ పద్ధతుల్లో మాట్లాడాలని కోరుకుంటున్నారు.చైనా జాతీయ జాతకం అక్టోబర్ 1, 1949 నాటిది. దాని లగ్నం మకర రాశి. సెప్టెంబర్ 2026లో, గురు గ్రహం దాని జాతకంలో ఏడవ ఇంట్లో ఉంటుంది.దేశ జాతకంలో ఏడవ ఇల్లు ఇతర దేశాలతో సంబంధాలను మరియు ముఖాముఖి సంభాషణలను సూచిస్తుంది. ఇక్కడ గురు గ్రహం బలమైన స్థానం, ప్రధాన అంతర్జాతీయ వేదికలపై చైనా భాగస్వామ్యాన్ని పెంచగలదు. మరో ముఖ్యమైన సూచన ఏంటంటే, చైనా జాతకంలో ఆగస్టు 25 నుంచి అక్టోబర్ 2 వరకు గురు ముద్రా దశ అమలులో ఉంటుంది. ఈ కాలం విదేశీ సంబంధాలు, పెద్ద సమూహాలు , దౌత్యపరమైన విజయాలతో ముడిపడి ఉంటుంది. ఇదే కాలంలో బ్రిక్స్ సదస్సు జరుగుతోంది. ఈ యాదృచ్ఛికతను విస్మరించలేము. సెప్టెంబర్‌లో చైనా రాశిఫలాలు ప్రధాన విదేశీ పర్యటనలు, ఉన్నత స్థాయి చర్చలకు అవకాశం ఉందని సూచిస్తున్నాయి. ఇది షీ భారతదేశ పర్యటనకు ఉన్న అవకాశాలను బలపరుస్తుంది. అయితే, ఇక్కడ చేసిన విశ్లేషణ చైనా జాతీయ రాశిఫలాలను ప్రతిబింబిస్తుంది కానీ షీ వ్యక్తిగత రాశిఫలాలను కాదు కాబట్టి, దీనిపై ఒక నిశ్చయాత్మక నిర్ధారణకు రాలేము. భారతదేశ జాతకం వృషభ లగ్నం. సెప్టెంబరులో, గురు గ్రహం పొరుగువారు, సమాచార మార్పిడి చర్చలకు సంబంధించిన తృతీయ భావంలో ఉంటుంది. దీని అర్థం, న్యూఢిల్లీ చర్చల నుంచి వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. కానీ కథ ఇక్కడితో ముగియదు. భారతదేశ జాతకంలో, ఆ సమయంలో ఏడవ ఇంటికి సంబంధించిన రాహువు ముద్రా దశ ప్రభావంలో ఉంటుంది. రాహువు విదేశీ కార్యకలాపాలను పెంచుతుంది, కానీ అన్ని విషయాలపై స్పష్టతను ఇవ్వదు. ప్రజలు ఒకటి చెబుతుండగా, తెర వెనుక మరొకటి జరుగుతూ ఉండవచ్చు. ఈ కారణంగానే పర్యటన ప్రకటన ఆలస్యం కావచ్చు. మోదీ-షి జిన్‌పింగ్ సమావేశపు అజెండా కూడా చివరి నిమిషంలో మారవచ్చు. ఒక కీలక ప్రకటనపై చర్చ జరిగే అవకాశం కూడా ఉంది, కానీ దాని ఫలితం పరిమితంగానే ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, భారత్ తలుపులు తెరుస్తుంది, కానీ అప్రమత్తతను మాత్రం తగ్గించుకోదు. షీ రాకతో సరిహద్దు వివాదం పరిష్కారమవుతుందనడానికి ఎలాంటి సూచన లేదు. గ్రహాలు చర్చలకు సహకరిస్తున్నాయి, కానీ అవి తక్షణమే విశ్వాసాన్ని పునరుద్ధరిస్తున్నట్లు కనిపించడం లేదు. అవును, సరిహద్దులో సైనికుల ఘర్షణల ఘటనలను నివారించడానికి కొత్త పద్ధతులను కనుగొనవచ్చు. సైనిక అధికారుల మధ్య సమావేశాలు పెరగవచ్చు. గస్తీ నియమాలను మళ్లీ చర్చించవచ్చు. దీని అర్థం ఏంటంటే, సెప్టెంబర్‌లో ఒక పరిష్కారం దొరకకపోవచ్చు, కానీ పరిష్కారానికి ఒక కొత్త మార్గం దొరకవచ్చు. ఈ వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఇద్దరు నాయకులు కరచాలనం చేసినంత మాత్రాన వాస్తవ నియంత్రణ రేఖ వద్ద అంతా పరిష్కారమైనట్లు కాదు. భారతదేశంలో ఉపయోగించే మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, యంత్రాలు మరియు సౌర పరికరాలలోని అనేక భాగాలు చైనా నుంచి వస్తాయి. మెరుగైన సంబంధాలు వస్తువుల సరఫరాను సులభతరం చేయడంతో పాటు భారతీయ పరిశ్రమలకు అనిశ్చితిని తగ్గించగలవు. అయితే, మొబైల్ ఫోన్లు లేదా కార్లు వెంటనే చౌకగా మారతాయని చెప్పడం తప్పు. పన్నులు, డాలర్ విలువ, కార్పొరేట్ నిర్ణయాలు కూడా ధరలను నిర్ణయిస్తాయి. తక్షణ ప్రభావాలు ఇతర ప్రాంతాలలో కనిపించవచ్చు. ప్రత్యక్ష విమాన సర్వీసులు పెరగవచ్చు. వీసా నిబంధనలు సడలించబడవచ్చు. విద్యార్థులు, వ్యాపారవేత్తలు , యాత్రికుల రాకపోకలు సులభతరం కావచ్చు. ఇవి చిన్న అడుగులుగా అనిపించవచ్చు, కానీ రెండు దేశాల మధ్య దెబ్బతిన్న నమ్మకం తరచుగా ఇలాగే తిరిగి ఏర్పడుతుంది. భారత్, చైనా జాతకాలు సెప్టెంబర్‌లో చర్చలు జరుగుతాయని బలంగా సూచిస్తున్నాయి. షీ జిన్‌పింగ్ కూడా పర్యటించే అవకాశం ఉంది, బహుశా మోదీతో విడిగా సమావేశం కావచ్చు. కొన్ని చిన్న నిర్ణయాలు కూడా వెలువడవచ్చు. అయితే, ఈ జాతకం ఒక హెచ్చరికను కూడా అందిస్తోంది. చైనా చెప్పే మాటలను, క్షేత్రస్థాయిలో చేసే పనులను వేరువేరుగా విశ్లేషించాలి. అందువల్ల, సెప్టెంబర్ 12న షీ భారతదేశానికి రావడం ఈ కథకు ముగింపు కాదు. అది కేవలం ఆరంభం మాత్రమే అవుతుంది. సమావేశం తర్వాతే అసలైన సమాధానం వస్తుంది.

# 11 విమానాశ్రయాల అభివృద్ధికి పీపీపీ



**న్యూఢిల్లీ :** దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న సంగతి తెలిసిందే. అందుబాటు ధరల్లో ప్రయాణాలు చేసే అవకాశం కల్పించడం, పెరుగుతున్న ఆదాయం, బిజీ షెడ్యూల్స్ ఏదైనా కారణం కావొచ్చు కాలం గడుస్తున్న కొద్దీ విమానాశ్రయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా విమానాశ్రయాల్లో మౌలిక వసతుల్ని మరింత అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తిరుపతి, వారణాసి సహా మొత్తం 11 విమానాశ్రయాల్ని ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రతిపాదన సిద్ధమైంది. ఆగస్ట్ 4న జరిగిన పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. సుమారు 50 ఏళ్ల రాయితీ కాలానికి ప్రైవేట్ ఆపరేటర్లకు ఈ ఎయిర్‌పోర్టుల్ని అప్పగించాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ 11 విమానాశ్రయాల అభివృద్ధి, విస్తరణ కోసం ప్రైవేట్ సంస్థలు దాదాపు రూ. 8622 కోట్ల మేర పెట్టుబడుల్ని పెట్టాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ విమానాశ్రయాల్ని మొత్తం 5 బండిల్స్‌గా విభజించి, ప్రతి బండిల్‌ను ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. దీంట్లో భువనేశ్వర్- హుబ్బళ్లి బండిల్‌కు అన్నింటికంటే ఎక్కువగా రూ. 2725 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. వారణాసి- గయా- కుషీనగర్ బండిల్‌కు రూ. 2467 కోట్లు, రాయ్‌పూర్- ఔరంగాబాద్‌కు రూ. 1496 కోట్ల పెట్టుబడి పడుతుందని తెలుస్తోంది. ఇక తిరుపతి- తిరుచిరాపల్లి ఒక బండిల్‌లో ఉండగా వీటి విస్తరణకు రూ. 1411 కోట్లు పడుతుందని అంచనా వేస్తున్నారు. చివరగా అమృత్‌సర్- కాంగ్రా బండిల్‌కు రూ. 523 కోట్ల పెట్టుబడి అవసరమవుతుంది. ఈ విధానంలో పెద్ద విమానాశ్రయాల్ని చిన్న ఎయిర్‌పోర్ట్స్‌తో కలిపి ఒక బండిల్‌గా రూపొందిస్తున్నారు. విమానాశ్రయాల నిర్వహణ మొత్తం కొద్ది సంస్థల చేతుల్లోనే ఉండకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఒకే బిడ్డర్‌కు ఎన్ని విమానాశ్రయ బండిల్స్ ఇవ్వాలనే అంశంలో పరిమితి విధించాలని నిర్ణయించింది. ఇక్కడ ఒకే సంస్థకు ఎక్కువ ప్రాజెక్టులు దక్కితే భారీగా అప్పులు చేయడం వల్ల ఎదురయ్యే ఆర్థిక సమస్యల్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటోంది. అయితే ఒకే సంస్థకు ఎన్ని బండిల్స్ ఇవ్వాలనే విధానంపై ఇంకా తుది నిర్ణయం మాత్రం తీసుకోలేదు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన తర్వాత ఇప్పటికే ఆమోదం పొందిన మూలధన వ్యయంతో పాటు విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన అదనపు పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. గతంలో 2019లో కూడా విమానాశ్రయాల ప్రైవేటీకరణకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అప్పుడు 6 విమానాశ్రయాల్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు బిడ్డింగ్ నిర్వహించగా, అదానీ గ్రూప్ అన్ని విమానాశ్రయాల్ని దక్కించుకుంది. ఇదే సమయంలో ఇప్పుడు దేశీయ విమాన ప్రయాణానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో హైదరాబాద్, దిల్లీ విమానాశ్రయాల విస్తరణకు కూడా భారీ పెట్టుబడులు వస్తున్నాయి. హైదరాబాద్ విమానాశ్రయం విస్తరణ కోసం సుమారు రూ. 13800 కోట్లు, దిల్లీ విమానాశ్రయం కోసం రూ .5600 కోట్లు పెట్టుబడులు పెట్టే ప్రణాళికలు ఉన్నాయి

## శీను బాబు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు పిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ ఆదివారా స్వామి ప్రాంగణంలో సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శీను బాబు సమక్షంలో కేక్ కట్ చేసి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, అంబిలి శ్రీనివాస్, రెబల్ రాజ్ కుమార్, కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ సోహెల్, జెమినీ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, లల్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**కమాన్ పూర్** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో అమలులో ఉన్న ఎల్ 1, ఎల్ 2, విధానం కారణంగా ఓ.బి, అండర్ గ్రౌండ్ సివిల్ పనులలో, పరికరాల పని ముట్లలో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయని, ప్రస్తుత ఎల్ 1, ఎల్ 2, పూర్తిగా పునః సమీక్షించి, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా అమలు చేయడం, సింగరేణి వ్యాప్తంగా ఒకరి క్వార్టర్ లో మరొకరు ఉంటున్నారని అన్ని క్వార్టర్లను క్రమబద్రికరించి ఎవరైతే క్వార్టర్లో ఉంటున్నారో వారికి పర్మనెంట్ చేయడం, ఐ ఈ డి లెక్కల ప్రకారం అడ్డలా లాంగ్వాల్ గనిలో అదనంగా ఉన్న ఎలక్ట్రీషన్, ఫిట్టర్ లను, ఘనంగా ఉన్న సిబ్బందిని అవసరానికి అనుగుణంగా ఓ సి పి 1, ఓసిపి-2 లకు బదిలీ చేయడం, సెంటినరీ కాలనీలో గల క్వార్టర్స్ నిర్మించి చాలా కాలం అవుతున్న కారణంగా తరచూ మరమ్మత్తులు అవుతున్నాయి కాబట్టి సివిల్ విభాగం కు తగినంత మాన్ పవర్ ను ఇచ్చి క్వార్టర్ల మరమ్మత్తులను సకాలంలో చేపట్టేలా చర్యలను తీసుకోవడం, ఓసిపి-1 ఎస్ అండ్ డి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ద్విచక్ర వాహన పార్కింగ్ కోసం షెడ్డు ను నిర్మించడం, ఆర్ జి త్రీ, ఏపీఏ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అర్జీ -2 ఏరియా లోనీ ఉద్యోగులతో సమానంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో అవకాశం కల్పించడం, ఇష్టం లేని పదోన్నతి వద్దని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని పదోన్నతి రద్దుచేసి వారిని యధా ప్రకారం వారి డెసిగ్నేషన్ లలో కొనసాగించడం, ఓసిపి-1 ఉత్పత్తి, రోజువారి కార్యకలా పాలకు అవసరమైన స్థాయిలో డోజర్ లను అందుబాటులో ఉంచడం, వర్షపు నీరు నిలవడం వల్ల సిహెచ్పీ కాంట గేట్ ప్రాజెక్ట్ ఆఫీస్ గేటు వరకు గల రహదారి, కాంపౌండ్ ఫెన్సింగ్ వెంబడి ఉన్న సైడ్ డ్రెయిన్ క్లియర్ చేయడం, వర్షపు నీరు సక్రమంగా వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవడం, సెంటినరీ కాలనీలో కోతులు, వీధి కుక్కలు, పందుల బెడద విపరీతంగా పెరిగిందని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి నియంత్రణకు తక్షణ, శాశ్వత చర్యలు తీసుకోవడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జి.తిరుపతి, కె.సాయికృష్ణ, ఎన్.శ్రీనివాస రావు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు కె.జనార్ధన్, జి.శంకర్, ఐ ఇ డిజిఎం బి.టి. మురళీకృష్ణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్, సిహెచ్పి డిజియం జి.శ్రీనివాస్, ఐ టి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానం

**కమాన్ పూర్** ఆదివారహస్వామి జన్మదినోత్సవాలు భాగంగా నాలుగు రోజులపాటు స్వామి వారి వివిధ కార్యక్రమాలను దగ్గరుండి జరిపించి మరియు భక్తులకు ఎటువంటి లోటు లేకుండా కమాన్ పూర్ ఆదివారహ స్వామి గుడి కి ఒక వన్నె తెచ్చిన అర్చకులు శ్రీ వరప్రసాదాచార్యుల వారికి శ్రీ హనుమాన్ సేవా సమితి కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు చిర్రసత్యం , అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగ పెల్లి అజయ్ మరియు కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ, మెట్టు సాంబమూర్తి, పంజా సాయిరాం మల్యాల మహేష్, యూసుఫ్ లల్లు, కోలేటి సురేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందులేని ప్రయాణం అందించాలి

### వనపర్తిలో రాపిడో సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి :** ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, ఇబ్బందులేని ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో నూతనంగా రాపిడో సేవలను బుధవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుతం సుమారు 180 మంది రైడర్లతో రాపిడో సేవలను ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారువనపర్తి పట్టణంలో ప్రతిరోజూ దాదాపు 40 నుంచి 45 వేల మంది ప్రజలు వివిధ అవసరాల కోసం ప్రయాణిస్తుంటారని, వారికి తక్కువ సమయంలో, సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వనపర్తి పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలు కూడా మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో రాపిడో సేవలను మరింత అభివృద్ధి చేసి, పట్టణంతో పాటు అవసరమైన ప్రాంతాలకు విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా రాపిడో సేవలు నిర్వహించే సమయంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అన్ని అనుమతులు మరియు అవసరమైన పత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సేవల నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రజలకు విశ్వసనీయమైన రవాణా సదుపాయాన్ని అందించాలని అన్నారు. రాపిడో సేవల ప్రారంభంతో పట్టణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు లభించడం కూడా సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అనుగుణంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు తెలిపారు. ప్రజలకు అవసరమైన రవాణా, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తామని ఆయన అన్నారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ూఒఔ రమేష్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కౌన్సిలర్లు క్రాంతి, పరుశురాం, బి కృష్ణ , ఏర్పుల రవి, పాల రవి, రఘు , మైనార్టీ నాయకులు రహీం, వాక్ఫ్‌బోర్డ్ సభ్యులు, రఫిక్ సలీం, ఖీం సభ్యులు జహంగీర్, సమీర్, మైనార్టీ నాయకులు వసీం ఇర్ఫాన్ జమీల్ ఆయుబ్ ఖాన్ కైసర్ తదితరులు పాల్గొన్నారు

## సంపాదకీయం

# మోదీ మాస్టర్ స్ట్రోక్!

భారత రాజకీయ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేసే కీలకమైన 'జమిలి ఎన్నికల' విధానంపై మరోమారు చర్చ మొదలైంది. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే తమ సర్కారు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల శాసన సభ ఎన్నికలను కలిపి నిర్వహించడానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నది. భారత ఎన్నికల వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకురావాలనే ప్రయత్నం కొన్ని నెలలుగా కొనసాగుతోంది. లోక్‌సభ, విధానసభల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే 'వన్ నేషన్?వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) చర్చలు తీవ్రమవుతున్నాయి. కమిటీ ఛైర్మన్ పీపీ చౌదరి ఇటీవలి అప్‌డేట్‌లో స్టేక్‌హోల్డర్లలో అధిక శాతం మద్దతు ఉందని, 2034కు బదులు 2029లోనే అమలు చేయవచ్చని సూచించారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అయింది.జేపీసీ చైర్మన్ పీపీ చౌదరి ప్రకారం, ఇప్పటివరకు సంప్రదించిన సివిల్ సొసైటీ, నిపుణులు, వివిధ సంస్థల్లో సుమారు 99 శాతం మంది జమిలి ఎన్నికలకు అనుకూలంగా మాట్లాడారు. కమిటీ పలు రాష్ట్రాల్లో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తోంది. రాజ్యాంగ సవరణ 2028లోగా పూర్తయితే, 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు కొన్ని విధానసభలను కలిపి నిర్వహించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి కీలకం. కొన్ని రాష్ట్రాలు తమ అసెంబ్లీలను ముందస్తుగా రద్దు చేసి చక్రం సరిపోల్చుకుంటే మరింత సులభమవుతుంది. దేశంలోని 17 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా అధికారంలో ఉన్నది. మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ మిత్ర పక్షాలు అధికారంలో ఉన్నాయి. అలా మొత్తంగా 22 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలు జరుగడానికి ముందే ఎన్డీయే పాలిత 11 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటే మరో నాలుగు ఎన్డీయే రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిగతా ఏడు ఎన్డీయేపాలిత రాష్ట్రాల ఎన్నికలు 2030–31 మధ్య జరుగనున్నాయి. దీంతో జమిలి ఎన్నికల కోసం తమ రాష్ట్రాల్లోని ప్రభుత్వాల పాలనను వెనక్కి కానీ ముందుకు కానీ జరుపుకునేందుకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని ఎన్డీయే సర్కారు భావిస్తున్నది.2029లో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో 'జమిలి' ప్రక్రియకు పెద్దగా ఇబ్బందులు ఎదురు కావడం లేదు. అయితే 2028లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, త్రిపుర, తెలంగాణ, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం అసెంబ్లీల గడువు ముగుస్తున్నది. జమిలి ఎన్నికల కోసం ఆయా అసెంబ్లీల కాలాన్ని 5 నెలల నుంచి ఏడాది వరకు పొడిగించాల్సి ఉంటుంది.ఇక బీహార్, ఢిల్లీ, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీల గడువు 2030–31లో ముగియనున్నది. వాటి గడువును ఒకటి నుంచి రెండేండ్లు తగ్గించాల్సి వస్తుంది. అయితే, ఇంతటి భారీ సంస్కరణకు పార్లమెంట్ శాసనపరమైన మార్పులు చేయడంతో పాటు విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం అవసరమవుతుంది. ఈ ప్రతిపాదనను జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న విపక్ష ప్రభుత్వాలు పెద్దయెత్తున వ్యతిరేకించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలోనే తొలుత తాము అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో జమిలి ప్రక్రియను కొనసాగించడానికి ఎన్డీయే ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయిగతంలో 2034ని లక్ష్యంగా చెప్పినా, ఇప్పుడు ముందుకు తీసుకురావాలనే ఆలోచన బలపడుతోంది. ఇది రెండు దశల్లో అమలు కావచ్చు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు పి. చిదంబరం, ప్రియాంకా గాంధీ వాద్రా, సాగరికా ఘోష్, సుప్రియా సూలే తదితరులు పాల్గొన్నారు. చిదంబరం బలంగా వ్యతిరేకించారు. ప్రస్తుత రూపంలోని ప్రతిపాదన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని దెబ్బతీస్తుందని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని వాదించారు. ఎన్నికైన అసెంబ్లీల పదవీకాలాన్ని తగ్గించడం సమస్యాత్మకమని అభిప్రాయపడ్డారు. మరోవైపు పద్మ అవార్డు గ్రహీతలు, కొన్ని పాలసీ గ్రూపులు జాతీయ ప్రయోజనంగా చూశారు. అయితే తగిన రక్షణలు, స్పష్టమైన నిబంధనలు అవసరమని సూచించారు. ఎన్నికల కమిషన్‌కు అధిక అధికారాలు రాకుండా జాగ్రత్తలు కావాలని కూడా అభిప్రాయాలు వచ్చాయి.మద్దతుదారులు పదేపదే ఎన్నికల వల్ల జరిగే ఆర్థిక నష్టం, అభివృద్ధి పనుల్లో అంతరాయం, మోడల్ కోడ్ వల్ల పాలనా స్తబ్దతను ఎత్తి చూపుతున్నారు. జమిలి ఎన్నికలు ఖర్చు తగ్గించి, పాలనకు స్థిరత్వం ఇస్తాయని వాదిస్తున్నారు. ఇక వ్యతిరేకులు ఫెడరల్ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం, ప్రాంతీయ సమస్యలు జాతీయ అంశాల్లో కలిసిపోయే అవకాశం, చిన్న పార్టీలపై ప్రభావం లాంటి వాటిని లెక్కపెడుతున్నారు.జేపీసీ నివేదిక శీతాకాల సమావేశం వరకు వాయిదా పడింది. రాజకీయ సమ్మతి ఏర్పడితే 2029లో పాక్షికంగా అయినా అమలు సాధ్యమే. లేకపోతే 2034 వైపు వెళ్తుంది. ఈ ప్రతిపాదన భారత ప్రజాస్వామ్య పనితీరును పునర్నిర్మించే ప్రయత్నం. సమ్మతి, రాజ్యాంగ రక్షణలు, రాష్ట్రాల సహకారం లేకుండా ముందుకు సాగడం కష్టం. భవిష్యత్ దిశను నిర్ణయించేది పార్లమెంట్ చర్చలు, రాజకీయ సంకల్పమే.కుల గణన విధానంపై విశ్లేషకులు, కార్యకర్తలు, రాజకీయ నేతలతో 'స్క్రోల్' సంస్థ మాట్లాడినప్పుడు పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వారిలో అధికశాతం మంది కులాలను లెక్కించేందుకు ఎన్నుకున్న పద్ధతి లోపభూయిష్టమని అన్నారు. ఇటీవల బీహార్, తెలంగాణ తదితర రాష్ట్రాలు కులగణన నిర్వహించినప్పుడు 2011 మోడల్‌కు కట్టుబడి ఉండాలనే మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని వారు ప్రశ్నించారు. జనాభా లెక్కల్లో సేకరించే కుల డేటా నిరుపయోగంగా మారుతుందని కొందరు విమర్శకులు వాదించారు. 2021 సెప్టెంబర్ 21న మోదీ ప్రభుత్వం కుల గణన పిటిషన్‌ను తిరస్కరిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అఫిడవిట్‌లోని 12(డి) పేరాలో '2011 జనాభా లెక్కల నిర్వహణకు ముందు కులాల రిజిస్ట్రీ ఏదీ సిద్ధం చేయలేదు' అని ఉంది. కాగా కులగణన కోసం ఎన్యూమరేటర్లు మొదట ప్రజలను షెడ్యూల్ కులాలు(ఎస్సీ) లేదా షెడ్యూల్ తెగలకు(ఎస్టీ) చెందినవారా కాదా అని అడుగుతారు. ఈ సమయంలో ప్రజలు తమ కులాన్ని ప్రకటించడానికి ఇష్టపడటం లేదని చెప్పే అవకాశం కూడా ఉందని 'ది హిందూ' పేర్కొంది. కాగా కులంపై పరిమితులు లేని ప్రశ్నలు ఉండటం వలన వైవిధ్యంతో కూడిన సమాధానాలు వస్తాయని ఇది అర్థవంతమైన విశ్లేషణను అందించదని విమర్శకులు వాదిస్తున్నారు. 2001 నుంచి జనాభా లెక్కల్లో కులం లెక్కింపుపై వాదన చేస్తున్న సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్ పాండే దీనిని ప్రణాళికాబద్ధమైన వైఫల్యం అని పేర్కొన్నారు. కులం గురించి పలు ప్రశ్నలు అడగడం వల్ల ఒకే సమాజానికి చెందిన వారు వేర్వేరు కులాల పేర్లతో తమను తాము గుర్తించుకునే అవకాశం ఉంది

# నోట్ల రద్దు తరహాలో మరో కుంభకోణం!



2016 నాటి పెద్ద నోట్ల రద్దు తరహాలోనే, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఈ20' ఇథనాల్ పెట్రోల్ విధానం దేశ ప్రజల మీద బలవంతంగా రుద్దుతున్న మరో ప్రయోగమనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. పర్యావరణ రక్షణ, రైతుల అభ్యున్నతి, ఇంధన ధరల తగ్గింపు అని ప్రభుత్వం చెప్తున్న కారణాలు ఆచరణలో పచ్చి అబద్ధాలని ఆధారాలతో రుజువవుతున్నాయి. ఈ విధానం వల్ల సామాన్యుల జేబులకు వేలాది రూపాయల చిల్లు పడుతుంటే, బడా కార్పొరేట్లు, చక్కెర మిల్లుల యజమానులు మాత్రం లాభాలు గడిస్తున్నారు. అసలు 'ఈ20' అంటే 80 శాతం పెట్రోల్‌కు 20 శాతం ఇథనాల్ కలిపిన ఇంధనం. చెరుకు, మొక్కజొన్న, బియ్యం తదితర వ్యవసాయ ఆధారిత ముడిపదార్థాల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తారు. ప్రభుత్వం ఈ విధానానికి ప్రధానంగా మూడు ప్రయోజనాలను చూపుతున్నది. మొదటిది–ముడిచమురు దిగుమతులపై ఆధారపడడం, ఇంధన కాలుష్య ఉద్గారాలను తగ్గించడం. రెండవది–విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడం. మూడవది–రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు మార్కెట్ కల్పించడం. అయితే వాస్తవాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఆటోమొబైల్ తయారీదారుల సంఘం 'సియామ్' ఈ నెల 4న ప్రభుత్వానికి రాసిన ఒక లేఖ లీక్ కావడంతో 'ఈ20' అసలు బండారం బయటపడింది. అయితే ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో అనంతరం లేఖాంశాన్ని మార్చింది. 'ఈ20' ఇంధనం వాడకం వల్ల మారుతి, హ్యుందాయ్, టాటా వంటి కంపెనీల కార్లలో ఫ్యూయల్ ఇంజెక్టర్లు, ఫ్యూయల్ పంపులు, ఈఆర్జీ వాల్వులు తీవ్రంగా తుప్పుపడుతున్నాయని ఈ నివేదిక వెల్లడించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిబంధనల ప్రకారం ఇంధనంలో క్లోరైడ్ కంటెంట్ 1ఎమ్జి/ఎల్ కన్నా తక్కువ ఉండాలి. కానీ, 'ఈ20' పెట్రోల్ బంకుల్లో 350 ఎమ్జి/ఎల్, వాహనాల ట్యాంకుల్లో 500 ఎమ్జి/ఎల్ వరకు (అనుమతించిన దానికంటే వందల రెట్లు ఎక్కువ) క్లోరైడ్ ఉన్నట్లు ల్యాబ్ టెస్టింగుల్లో తేలింది. దీనికి తోడు ఇథనాల్‌కు గాలిలోని తేమను పీల్చుకునే గుణం ఉండటం వల్ల ఇంధన నాణ్యత దెబ్బతిని, 'ఫేజ్ సెపరేషన్' జరిగి వాహనాలు నడిరోడ్డుపై మొరాయిస్తున్నాయి. 'ఈ20' వాడకంతో వాహనాల ఇంధన సామర్థ్యం భారీగా పడిపోతున్నది. ఒక లీటర్ స్వచ్ఛమైన పెట్రోల్ దహనమైతే సుమారు 32 మెగాజౌల్స్ శక్తి వస్తే, ఇథనాల్ ద్వారా కేవలం 21.1 మెగాజౌల్స్ శక్తి మాత్రమే వస్తున్నది. అంటే పెట్రోల్ కంటే ఇథనాల్‌కు 33 శాతం తక్కువ సామర్థ్యం ఉంటుంది. దీనివల్ల మొత్తం ఇంధన శక్తి సుమారు 8 శాతం మేర తగ్గిపోతుంది. ఫలితంగా, పట్టణాల్లో తిరిగే కార్లలో ఏకంగా 15 శాతం నుంచి 20 శాతం వరకు మైలేజీ తగ్గిపోతున్నదని సర్వేలు చెప్తుండగా, కనీసం 2 నుంచి 6 శాతం మైలేజీ తగ్గుతుందని ప్రభుత్వం స్వయంగా పార్లమెంటులో అంగీకరించింది. మైలేజీ తగ్గడం వల్ల 2023 ఏప్రిల్ నుంచి 2026 మార్చి మధ్యకాలంలో దేశ ప్రజలు ఏకంగా 6.57 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు ఇంధనాన్ని వాడాల్సి వచ్చింది. ఈ అదనపు ఇంధనం కోసం వాహనదారులు తమ జేబుల నుంచి ఏకంగా రూ.88,234 కోట్లు ఖర్చు చేయాల్సి రావడం క్షమించరాని విషయం. రైతుల ఆదాయం పెంచడానికే ఈ విధానం తెచ్చామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, వాస్తవానికి ఇథనాల్ తయారుచేసే కంపెనీలు, డిస్టిల్లరీలకు మాత్రమే భారీ లాభాలు చేరుతున్నాయి. ఇథనాల్ తయారీకి వాడే మక్కజొన్నను పండించే రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కడం లేదు. 2025 నవంబర్ నాటికి ఎంఎస్‌పీ రూ.2,400కి పెరిగినా, మార్కెట్లో ధర మాత్రం రూ.1,600కే పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2026 ఆగస్టులో కూడా ఎంఎస్‌పీ కన్నా రూ.391 తక్కువకే మక్కజొన్న అమ్ముడవుతున్నది. పైగా, ఇథనాల్ కంపెనీలకు చౌకగా ముడిసరుకు అందించడం కోసం, ప్రభుత్వమే కిలో రూ.24.41 చొప్పున రైతుల వద్ద కొన్న బియ్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా కేవలం రూ.23.20కే వారికి విక్రయిస్తూ కిలోకు రూ.1.20 మేర నష్టాన్ని భరిస్తున్నది. ఇథనాల్ మిశ్రమంతో పెట్రోల్ అత్యంత చౌకగా లభిస్తుందని, ఉద్గారాలు తగ్గి వాహనాలు వేగంగా పరుగులు పెడతాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఊదరగొట్టారు. కానీ ఇది తప్పని తేలింది. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో గగ్గోలు పెడితే ఆ ప్రచారాన్ని ఆపడానికి గడ్కరీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఎఫ్–1 రేసింగ్ కార్లలో పూర్తిగా ఇథనాల్ వాడుతుంటారని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ఉదహరించారు. కానీ ఆ ఎఫ్–1 కార్ల ఇంజిన్లు కేవలం ఇథనాల్ కోసమే ప్రత్యేకంగా డిజైన్ చేస్తారని, కేవలం కొన్ని రేసుల తర్వాత ఆ కార్లను తుక్కుగా మార్చేస్తారని, దీనిని సాధారణ కార్లతో పోల్చలేమని ఆయన పేర్కొనలేదు. పెట్రోల్‌లో ఇథనాల్ కలుపడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని ప్రభుత్వం చెప్పిన మాటలు పచ్చి అబద్ధాలని తేలిపోయింది. ఇథనాల్ డిస్టిల్లరీల ప్రక్రియ కోసం ఏకంగా లక్షలాది లీటర్ల అమూల్యమైన భూగర్భ జలాలను నాశనం చేస్తున్నారు. అదీగాక, వాహనాల మైలేజీ పడిపోవడం వల్ల కేవలం మూడేండ్లలో ఏకంగా 6.57 మిలియన్ మెట్రిక్ టన్నుల అదనపు ఇంధనం మండటం పర్యావరణంపై తీవ్రమైన కాలుష్య భారాన్ని మోపుతున్నది. కేంద్ర ప్రభుత్వం వినియోగదారుల పక్షాన నిలబడి, పాత వాహనదారులకు స్వచ్ఛమైన పెట్రోల్ పొందే హక్కును కల్పిస్తూ, ఇంధన నాణ్యతపై కఠిన పర్యవేక్షణ చేపట్టాలి.

# వికసిత్ భారత్ సాధ్యమేనా!



మన చదువులు వర్తమాన అవసరాలకు తగినట్టు ఉండటం లేదని చాన్నాళ్లుగా నిపుణులు ఘోషిస్తున్నారు. చివరకు చదువయ్యాక అందించే నైపుణ్యాలు కూడా ఎందుకూ కొరగావటంలేదని తాజాగా నీతి ఆయోగ్ నివేదిక చెప్పడం ఆందోళన కలిగించే అంశం. దాని ప్రకారం ఉన్నత విద్యావంతుల్లో కేవలం 8.25 శాతం మందికి మాత్రమే విద్యార్హతకు తగిన ఉద్యోగం లభిస్తోంది. 2014--15 నుంచి ఇంతవరకూ రూ. 34,000 కోట్లు వెచ్చించి 7.67 కోట్లమందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణనిచ్చినా ఫలితం అంతంతమాత్రమేనని నివేదిక చెబుతోంది. 15--29 యేళ్ల మధ్యవయస్కులైన 8.7 కోట్లమందైతే చదువు, పని, శిక్షణల్లో అన్నింటికీ దూరంగా ఉండిపోయారంటున్నది. వీరు నిరుపేద వర్గాలవారు. మొన్న మార్చిలో విడుదలైన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ (పీఎల్ఎఫ్) సర్వే ప్రకారం యువతలో వీరు 25 శాతం. నైపుణ్యాభివృద్ధి గురించి మాట్లాడటం మొదలై రెండు దశాబ్దాలు దాటుతున్నా, ఆ కోర్సులపై తమకు స్పష్టత లేదని 40 శాతంపైగా యువత చెప్పారని నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. ఇంత సమాచార లోపం ఉన్నప్పుడు ఎన్ని పథకాలు పెట్టి ఏం ప్రయోజనం?ప్రపంచ దేశాల్లో యువజనం అధికంగా గల దేశాల్లో భారత్ ఒకటి. మన జనాభాలో 65 శాతంమంది 35 యేళ్ల లోపువారు. సక్రమంగా వినియోగించుకోగలిగితే వీరు దేశానికి అపురూపమైన సంపద. ప్రపంచంలో చాలా దేశాలు వృద్ధ జనాభా ఎక్కువై దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. కానీ మనకు దండిగా యువత ఉన్నా వారికి ఉపాధి కల్పనలో విఫల మవుతున్నాం. ఏటా సమర్పించే వార్షిక బడ్జెట్‌లో గణాంకాలు ఘనంగా కనబడతాయి. కేటాయింపులు కళ్లు చెదిరేలా ఉంటాయి. కానీ ఫలితాలు చూస్తే ఇలా బావురుమంటాయి. ఉండాల్సినంత లేకున్నా ఉన్నత విద్యాసంస్థల విస్తరణ గతంతో పోలిస్తే పెరిగింది. ఈ సంస్థలు యేటా లక్షలాదిమంది పట్టభద్రుల్ని తయారుచేస్తున్నాయి. కానీ అభ్యసన ఫలితాలు గమనిస్తే అవి అంతంతమాత్రమనీ, ఉపాధి సామర్థ్య లోపాలు అపారమనీ నీతి ఆయోగ్ నివేదిక ఒకటి లోగడే చెప్పింది. చదువులో సమాన అవకాశాలు లేకపోవడం ఒక సమస్య అయితే... ఉత్పాదక ఉద్యోగాల కొరత ఏర్పడటం మరో సమస్య. ఈ సమస్యలపై లోతైన అధ్యయనం చేసి, సకాలంలో తగిన పరిష్కారాలు వెదకనట్టయితే అపురూప సంపదగా ఉండాల్సిన మన యువశక్తి కాస్తా ఆర్థిక, సామాజిక ఒత్తిళ్లకు మూలకారణమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇన్ని లక్షలమంది ఉన్నత విద్యకెదిగారని అనుకోవటంవల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. వారికుండాల్సిన మౌలిక అభ్యసనాలు, నైపుణ్యాలు, ఉత్పాదకతకు తోడ్పడే ఉపాధి, నిరంతర నైపుణ్యాభివృద్ధి ఉంటేనే మానవ వనరుల్ని మనం సక్రమంగా వినియోగించుకుంటున్నట్టు లెక్క. మన నిరుద్యోగిత 2017--18లో 18 శాతం ఉంటే 2022--23 నాటికి అది 10 శాతానికి తగ్గిందని, నిలకడగా అక్కడే ఉందని గణాంకాలు చెబుతున్నాయి. వీరంతా 15--29 యేళ్ల మధ్యవయస్కులు. కానీ పట్టభద్రులు, అంతకు మించి చదివిన 25 యేళ్ల లోపువారిలో నిరుద్యోగిత 1983 నాటికి 35 శాతమైతే, 2023 కల్లా అది 39 శాతమైంది. అసలు నిరుద్యోగిత రేటు లెక్కగట్టే తీరే లోపభూయిష్టమైనది. ఉపాధి కోరుతున్నవారిలో లభించనివారి శాతమెంతో అది వెల్లడిస్తుంది. అధికారిక సర్వేల్లో నిరుద్యోగులుగా ఉన్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుంటారనుకోవటానికి లేదు. ఇక మహిళల్ని సర్వేలు సరిగా పరిగణనలోకి తీసుకోవటంలో విఫలమవుతున్నాయని తరచు ఆరోపణలొస్తుంటాయి. వారిని కూడా లెక్కేస్తే ఈ నిరుద్యోగ పటాలం అనూహ్యంగా ఉంటుంది. ఏ ఉద్యమాలు గాల్లోంచి పుట్టుకురావు. దేశాన్ని ఓ కుదుపు కుదిపిన జెన్ జీ ఉద్యమం కేవలం నీట్ ప్రశ్నపత్రాల లీకువల్లే వచ్చిందనుకోవటానికి వీల్లేదు. అది తక్షణ ప్రేరణ అయితే కావొచ్చుగానీ... చదువుకు తగిన ఉపాధి లభించకపోవటం, అసలు చదువులే ప్రామాణికంగా లేకపోవటం మన యువతను నిరాశానిస్పృహల్లో ముంచెత్తు తున్నది. వర్తమాన అవసరాలకు తగిన పాఠ్యాంశాలుండటం, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అలవర్చటం అవసరం. అలాగే డబ్బుకొద్దీ ప్రామాణిక విద్య అనే ధోరణి మారాలి. నీతి ఆయోగ్ నివేదికైనా ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. విధానాలు సరిచేసుకోవాలి.

## బిజినెస్

### ప్రభుత్వాలు అప్రమత్తం కాకపోతే ఏఐతో భారీ ప్రమాదం.. హెచ్చరించిన బిల్ గేట్స్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టంచేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికతవల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" చేయాలని, ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా జీవాస్త్రాలు లేదా కొత్త రకం రసాయన ఆయుధాలను అభివృద్ధి చేసేందుకు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అణు ఆయుధాలు, అంతర్జాతీయ విమానయానానికి ఉన్నట్లే ఏఐ వినియోగం, నియంత్రణ కోసం ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఒప్పందాలు, పర్యవేక్షణ సంస్థలు ఏర్పాటు కావాలని సూచించారు.

# దేశంలో చక్కెర కొరత లేదు..
## స్పష్టంచేసిన కేంద్రం



దేశంలో చక్కెర కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. అక్టోబర్‌లో కొత్త క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు దేశీయ డిమాండ్‌ను తీర్చేందుకు తగినంత చక్కెర నిల్వలు ఉన్నాయని వెల్లడించింది. ఇథనాల్ ఉత్పత్తికి చక్కెర మళ్లింపు తగ్గిందని, ప్రస్తుత ధరల పెరుగుదలకు ఇథనాల్ కార్యక్రమం కారణం కాదని పేర్కొన్నది. 2022-23 లో ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించిన చక్కెర వాటా సుమారు 12 శాతం ఉండగా.. 2025-26 లో అది 9 శాతానికి తగ్గిందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న ఇథనాల్‌లో దాదాపు మూడొంతుల వాటా ధాన్యాలు, ముఖ్యంగా మొక్కజొన్న నుంచే వస్తోందని వివరించింది. ఇదిలావుంటే ఇటీవల చక్కెర ధరలు గణనీయంగా పెరిగాయి. జూలై 20న కిలో రూ.48.18 గా ఉన్న చక్కెర ధర ఆగస్టు 20 నాటికి రూ.55.70 కు చేరింది. అంటే నెల రోజుల్లో సుమారు 15.6 శాతం పెరిగింది. అయితే 2024 ఆగస్టు నుంచి 2026 జూలై వరకు వినియోగదారుల రిటైల్ చక్కెర ధరలు ఏటా సగటున కేవలం 3 శాతం మేర మాత్రమే పెరిగాయని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత ధరల పెరుగుదలకు దేశీయ ఉత్పత్తి అంచనాల కంటే తగ్గడం, పండుగల సీజన్‌కు ముందు డిమాండ్ పెరగడం, అధిక వర్షాలతో చెరకు పంట దెబ్బతినడం వంటి కారణాలు ఉన్నాయని వివరించింది. చెరకు పంటలో రెడ్ రాట్, టాప్ బోరర్ వంటి తెగుళ్లతోపాటు నీటిముంపు కారణంగా ఉత్పత్తిపై ప్రభావం పడిందని పేర్కొన్నది. అంతర్జాతీయంగా చక్కెర సరఫరాలు తగ్గడం, ధరలు పెరగడం, కొందరు వ్యాపారులు నిల్వలు చేయడం, మార్కెట్‌లో ఊహాగానాలు కూడా ధరల పెరుగుదలకు కారణమని తెలిపింది. ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి తొలుత అంచనా వేసిన 343 లక్షల టన్నులతో పోలిస్తే 306 లక్షల టన్నులకు పరిమితం కావచ్చని ప్రభుత్వం వెల్లడించింది. అయినప్పటికీ దేశీయ వినియోగానికి అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టంచేసింది. భారత్‌లో సాధారణంగా ఏటా 300-340 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కాగా, దేశీయ వినియోగం 280-290 లక్షల టన్నులుగా ఉంటుందని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా కూడా చక్కెర సరఫరా ఒత్తిడిలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నది. 2026-27లో ప్రపంచ చక్కెరలోటు సుమారు 33 లక్షల టన్నులుగా ఉండొచ్చని అంచనా వేసింది. జూన్ 30న టన్నుకు 474 డాలర్లుగా ఉన్న అంతర్జాతీయ చక్కెర ధర ఆగస్టు 20 నాటికి 552 డాలర్లకు పెరిగిందని తెలిపింది. ఇథనాల్ కార్యక్రమం చెరకు రైతులకు, చక్కెర మిల్లులకు ప్రయోజనం చేకూర్చిందని కేంద్రం పేర్కొన్నది. మిగులు చక్కెరను ఇథనాల్ ఉత్పత్తికి మళ్లించడం ద్వారా చక్కెర మిల్లుల వద్ద నిధులు నిలిచిపోకుండా, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చూడగలిగామని వివరించింది. చెరకు సాగు విస్తీర్ణం 2015-16లో 49.27 లక్షల హెక్టార్ల నుంచి 2025-26లో 58.87 లక్షల హెక్టార్లకు పెరిగిందని తెలిపింది. 2025-26 చక్కెర సీజన్‌కు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన చెరకు బకాయిల్లో ఇప్పటికే 97 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని ప్రభుత్వం వెల్లడించింది. చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో అవి ప్రభుత్వ సాయంపై ఆధారపడటం కూడా తగ్గిందని పేర్కొన్నది.

## ఎంజీ సరికొత్త ఈవీ మాడల్ ప్రారంభ ధర రూ.19.49 లక్షలు

**సింగిల్ చార్జింగ్‌తో 517 కిలోమీటర్లు**




**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశవ్యాప్తంగా ఈవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా..దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. తోమహావాక్ ఈవీ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.19.49 లక్షలుగా నిర్ణయించిన సంస్థ..గరిష్ఠంగా రూ.23.49 లక్షలుగా నిర్ణయించింది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, ఆటోమేటిక్ క్లైమెట్ కంట్రోల్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్ వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. 69.2 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 517 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 8.2 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు కేవలం 35 నిమిషాల్లోనే 20 శాతం నుంచి 80 శాతం వరకు బ్యాటరీ రీచార్జికానున్నది. మహీంద్రా ఎక్స్‌ఈవీ 9ఎస్, టాటా సఫారీ ఈవీలకు పోటీగా సంస్థ ఈ వాహనాన్ని విడుదల చేసింది. ఈ సందర్భంగా జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా డైరెక్టర్ పార్థ జిందాల్ మాట్లాడుతూ..భారత్‌లో ఈవీల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి రూ.6 వేల కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించారు.

# టీమిండియాకు పొంచి ఉన్న గండం!



కొలంబోలో శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో నాలుగో రోజు ఆట ముగిసేసరికి భారత్ పటిష్టమైన స్థితిలో నిలిచింది. వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి శ్రీలంక 229/6 స్కోరుతో ఉండగా, ఆతిథ్య జట్టు కేవలం 16 పరుగుల స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. గురువారం ఆటకు చివరి రోజు కావడంతో, భారత్ గెలుపు లాంచనమే అయినప్పటికీ, వర్షం ముప్పు కూడా పొంచి ఉంది. ఒకవేళ వర్షంతో ఐదో రోజు ఆటలో ఒక్క బంతి కూడా సాధ్యపడకపోతే అప్పుడు మ్యాచ్ డ్రా అవుతుంది. మరి మ్యాచ్ డ్రా అయితే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడంలో భారత్‌కు ఎదురయ్యే అడ్డంకులు ఏంటనేవి ఒకసారి పరిశీలిద్దాం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) పాయింట్ల పట్టికలో భారత్ ప్రస్తుతం 53.33 శాతం పాయింట్లతో (్రాజు) ఐదవ స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా చేతిలో బంగ్లాదేశ్ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో, శ్రీలంకపై గెలిస్తే భారత్ నాలుగో స్థానానికి చేరుకుంటుంది. అయితే, మ్యాచ్ డ్రా అయితే మాత్రం, భారత్ 51.52 శాతం పాయింట్ల తేడాతో ఐదవ స్థానంలోనే కొనసాగుతుంది. అయితే డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్‌కు మరో ఏడు టెస్టులు మిగిలి ఉన్నాయి. ఇప్పటివరకు ఆడిన 10 టెస్టుల్లో ఇప్పటికే నాలుగింటిలో ఓడిపోయిన శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని జట్టుకు, ఇక నుంచి ప్రతీ టెస్టు నాకౌట్ లాంటిదే. ఈ ఏడాది నవంబరులో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత్ న్యూజిలాండ్‌కు వెళ్లనుంది. ఆ తర్వాత ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. అయితే డార్విన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టును బంగ్లాదేశ్ నెగ్గడంతో, భారత్ తమకు మిగిలిన 8 టెస్టుల్లో ఏడు గెలవాల్సి ఉంటుంది. అయితే ఇప్పుడు లంకతో రెండో టెస్టు వర్షం వల్ల డ్రా అయితే మాత్రం భారత్ కచ్చితంగా ఏడింటికి ఏడు టెస్టులు గెలవాల్సి ఉంటుంది. అప్పుడే టీమిండియా డబ్ల్యూటీసీ పాయింట్లు 68.52గా ఉండడంతో పాటు ఫైనల్ ఆడేందుకు చాన్స్ ఉంటుంది. అంతేకాదు భారత్‌కు రాబోయే ఏడు టెస్టుల్లో ఎలాంటి పెనాల్టీ పాయింట్లు లభించకపోతేనే ఈ పరిస్థితులు సాధ్యమవుతాయన్న విషయం గుర్తుంచుకోవాలి.

## 21 ఏళ్ల కెరీర్‌కు గుడ్‌బై చెప్పిన సౌతాఫ్రికా మాజీ కెప్టెన్



దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్ బుధవారం ప్రొఫెషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం కౌంటీ క్రికెట్‌లో ఎసెక్స్ తరఫున ఆడుతున్న డీన్ ఎల్గర్, 2026 కౌంటీ సీజన్ తనకు చివరి టోర్నీ అని, ఆ తర్వాత క్రికెట్‌కు పూర్తిగా వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. 2012లో సౌతాఫ్రికా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన డీన్ ఎల్గర్ 2024లో కేప్‌టౌన్‌లో భారత్‌తో జరిగిన టెస్టు మ్యాచ్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2018లో చివరి వన్డే ఆడాడు. అప్పటినుంచి కౌంటీల్లో కొనసాగుతూ వచ్చాడు. తాజాగా ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ఎల్గర్ ప్రకటన విడుదల చేశాడు. 2012 నుంచి 2024 మధ్య సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించిన డీన్ ఎల్గర్ నిఖార్సైన టెస్టు క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు. తన 12 ఏళ్ల కెరీర్‌లో టెస్టులకు మాత్రమే పరిమితమైన డీఎన్ ఎల్గర్ 2017లో ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ సమయంలో రెగ్యులర్ కెప్టెన్ డుప్లెసిస్ వ్యక్తిగత కారణాలతో దూరమైనప్పుడు అతడి స్థానంలో ఎల్గర్ బాధ్యతలు చేపట్టాడు. 2021లో వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు డీన్ ఎల్గర్ తొలిసారి టెస్టు కెప్టెన్‌గా పూర్తి బాధ్యతలు తీసుకున్నాడు. అతడి సారథ్యంలో దక్షిణాఫ్రికా 18 టెస్టులు ఆడగా, ఇందులో 9 విజయాలు, ఏడు ఓటములు, రెండు డ్రాలు ఉన్నాయి. కెప్టెన్‌గా డీన్ ఎల్గర్ సక్సెస్ రేటు 50శాతం ఉండడం గమనార్హం. 21 ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో డీన్ ఎల్గర్ 278 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 18,925 పరుగులు, 178 లిస్ట్-ఏ క్రికెట్ మ్యాచ్‌ల్లో 6,264 పరుగులు సాధించాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో సౌతాఫ్రికా తరఫున డీన్ ఎల్గర్ 86 టెస్టుల్లో 5,347 పరుగులు సాధించాడు. ఇందులో 14 సెంచరీలు, 23 అర్ధశతకాలు ఉన్నాయి. కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్ వన్‌లో ఎసెక్స్ మరో ఐదు మ్యాచ్‌లు ఆడనుంది , ఇందులో భాగంగా సర్రేతో వారి మ్యాచ్ ఆగస్టు 27న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 24న గ్లామోర్గాన్‌తో జరిగే మ్యాచ్‌తో ఎసెక్స్ తమ సీజన్‌ను ముగించనుంది. దీంతో ఎల్గర్ ప్రొఫెషనల్ కెరీర్‌కు కూడా ఎండ్‌కార్డ్ పడనుంది.

## స్పోర్ట్స్

### సెమీస్‌కు నార్త్ జోన్



బెంగళూరు: దులీప్ ట్రోఫీలో నార్త్‌జోన్ సెమీస్‌కు దూసుకెళ్లింది. బెంగళూరు వేదికగా జరిగిన రెండో క్వార్టర్స్‌లో నార్త్.. వెస్ట్‌జోన్‌పై 52 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆఖరి రోజు వెస్ట్ విజయానికి 67 రన్స్ అవసరం కాగా రుతురాజ్ గైక్వాడ్ సేన ఓవర్‌నైట్ స్కోరు(220)కు మరో 14 పరుగులు మాత్రమే జోడించి 234కు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన అబిద్ ముస్తాక్.. రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టి నార్త్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈనెల 30 నుంచి మొదలయ్యే సెమీఫైనల్ మ్యాచుల్లో భాగంగా తొలి సెమీస్‌లో సెంట్రల్ జోన్.. ఈస్ట్‌తో తలపడాల్సి ఉండగా రెండో పోరులో సౌత్, నార్త్ జోన్‌లు ఢీకొననున్నాయి.

### కెరీర్‌లో తొలిసారి అగ్రస్థానానికి ఆసీస్ పేసర్



**దుబాయ్ :** ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ తన కెరీర్‌లో తొలిసారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో ముగిసిన రెండో టెస్టులో పది వికెట్ల ప్రదర్శన చేసిన ఈ లెఫ్టార్మ్ పేసర్.. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలను మెరుగుపరుచుకుని 872 రేటింగ్ పాయింట్లతో టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా రెండో స్థానానికి పడిపోయాడు. ర్యాంకింగ్స్‌లో నిరుడు రెండో స్థానానికి చేరడమే స్టార్క్ సుదీర్ఘ కెరీర్‌లో అత్యుత్తమం కాగా ఇప్పుడు ఫస్ట్ ర్యాంకుకు చేరడం గమనార్హం. టెస్టు బ్యాటర్ల విషయానికొస్తే హ్యారీ బ్రూక్ (ఇంగ్లండ్) మొదటి స్థానంలో కొనసాగుతుండగా రిషబ్ పంత్ ఆరు స్థానాలు ఎగబాకి టాప్-10 లోకి (ఏడో ప్లేస్) వచ్చాడు.



# కెరీర్‌ను మలుపుతిప్పిన అవకాశం

ఒక్కోసారి మనం చేసే చిన్న ప్రయత్నాలే జీవితాన్ని కొత్త మార్గంలో నడిపిస్తాయి. తన సినీ ప్రయాణాన్ని కూడా ఓ చిన్న సంఘటనే మలుపుతిప్పిందని చెప్పింది కన్నడ భామ రుక్మిణి వసంత్. సినీరంగ ప్రవేశం చేసిన అనతికాలంలోనే ఈ సొగసరి అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. ముఖ్యంగా 'కాంతార ఛాప్టర్-1' ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్‌ని తీసుకొచ్చింది. తొలినాళ్లలో కన్నడంలో చేసిన 'సప్తసాగరదాచే ఎల్లో' ( తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రం కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. తాజా ఇంటర్వ్యూలో ఈ సినిమా ఛాన్స్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్. ఈ సినిమా కాస్టింగ్ కాల్ ప్రకటన చూసి దర్శకుడికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ చేశానని, పెద్దగా ఆశలేవీ పెట్టుకోకుండా చేసిన చిన్న ప్రయత్నం తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందని అస్సలు ఊహించలేదని తెలిపింది. 'ఇన్‌స్టాగ్రామ్ ద్వారా నేను పంపించిన మెసేజ్‌కు దర్శకుడు హేమంత్ రావు రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత మెయిల్ ద్వారా నా రెస్యూమ్ పంపించాను. అలా పెద్దగా ప్రయత్నాలేవీ లేకుండానే సినిమాలో నాయికగా ఛాన్స్ దక్కింది. అందుకే ఆ సినిమా నాకెప్పుడూ ప్రత్యేకం' అని చెప్పింది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.




# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ డాయ్‌రా

కరీనాకపూర్, పృథ్వీరాజ్ సుకుమారన్ జంటగా నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'డాయ్‌రా'. మేఘనా గుల్జార్ దర్శకురాలు. ఈ నెల 31న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా బుధవారం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భిన్న ధృవాల్లాంటి ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ ఓ కేసు పరిశోధనలో ఎదుర్కొన్న సవాళ్లు, నేరాన్ని వారిద్దరు చూసే దృష్టికోణం నేపథ్యంలో కథ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందని, ఎమోషనల్ క్రైమ్ డ్రామాగా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. జంగ్లీ పిక్చర్స్, డాక్టర్ జయంతిలాల్ గాడా పెన్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



# టైటిల్ తెలిసేది ఆరోజే!

అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై రూపొందుతున్న ఈచిత్రానికి రా కార్తీక్ దర్శకుడు. నిన్నేపెళ్లాడతా, ఆవిడా మా ఆవిడే చిత్రాల్లో నాగార్జునకు జోడీగా నటించిన టబూ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. నాగార్జున పుట్టినరోజైన ఆగస్ట్ 29న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్టు బుధవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. అభిమానులు పండుగ చేసుకునేలా అద్భుతమైన టైటిల్‌ని ఈ సినిమాకు నిర్ణయించినట్టు వారు చెప్పారు. ఈ టైటిల్ గ్లింప్స్‌లోనే సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు కూడా వెల్లడికానున్నాయని వారు పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# నా లైఫ్‌లో అదే రోమాంచకం

'ఈ సినిమా నేను చూశాను. చాలా బావుంది. హీరో క్యారెక్టరైజేషన్ ఇన్నోసెంట్‌గా ఉంటుంది. అలాంటి పాత్రలో నటించి మెప్పించడం కష్టం. హీరో, హీరోయిన్, వారి స్నేహితుల పాత్రలు చూస్తుంటే సినిమాలా అనిపించదు. పక్కనుంచి వీళ్లను చూస్తున్నట్టు అనిపిస్తుంది. కథ విన్నప్పుడు ఎంతగా నవ్వానో, చూస్తున్నప్పుడు అంతకంటే ఎక్కువగా నవ్వాను. మా భద్రకాళి పిక్చర్స్ సంస్థ నిర్మించిన చిత్రాలన్నింటికీ సెన్సార్ 'ఏ' సర్టిఫికెట్లే వచ్చాయి. రాబోతున్న 'స్పిరిట్'కి కూడా 'ఏ' సరిఫికెట్టే వస్తుంది. కానీ ఈ సినిమా వల్ల మా సంస్థకు తొలిసారి క్లీన్ యు/ఏ సర్టిఫికెట్ రానున్నది. సినిమా అంతా ఓ ఫ్లోలో కామెడీతో వెళ్తుంది. ఫ్యామిలీస్‌తో వచ్చి ఈ సినిమాను ఎంజాయ్ చేయండి. నా లైఫ్‌లో 'రోమాంచకం' అంటే ప్రభాస్ అన్నతో సినిమా చేయడమే' అని అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా అన్నారు. ఆయన సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ నిర్మించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన ఈ చిత్రానికి వేణుగోపాల్‌రెడ్డి దర్శకుడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో సందీప్‌రెడ్డి వంగా మాట్లాడారు. ఈ సినిమా చూసి ప్రతి ఒక్కరూ ప్రేమలో పడతారని కథానాయిక అనంతిక సనిల్‌కుమార్ అన్నారు. భద్రకాళీ పిక్చర్స్‌లో రానున్న ఫన్ అండ్ క్యూట్ ఎంటర్‌టైనర్ ఇదని హీరో సుమంత్ ప్రభాస్ నమ్మకంగా చెప్పారు. ఇంకా నిర్మాత ప్రణయ్‌రెడ్డి వంగా, డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డీవోపీ పవన్ పప్పుల, సంగీత దర్శకుడు వాసుకి వైభవ్, కాస్ట్యూమ్ డిజైనర్ సంకీర్తన కూడా మాట్లాడారు.



# కర్ణాటక సంగీతం నేపథ్యంలో

ప్రకాష్‌రాజ్, మేక శ్రీకాంత్, మధుబాల, అక్షయ్ లగుసాని, సుష్మితశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన సిరీస్ 'జగమే సంగీతం'. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను సుస్మిత కొణిదెల నిర్మించారు. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎనిమిది ఎపిసోడ్‌లలో మ్యూజికల్ డ్రామాగా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. కర్ణాటక సంగీత సంప్రదాయాలు, కుటుంబ అనుబంధాలు, సంఘర్షణ నేపథ్యంలో ఈ సిరీస్‌ను తీర్చిదిద్దామని మేకర్స్ తెలిపారు. తాను ఈ సినిమాలో కర్ణాటక సంగీత పండితుడు శాస్త్రి పాత్రలో కనిపిస్తానని, సంగీతం ప్రజలను ఎలా ఏకం చేస్తుందో తెలిపే అంశాన్ని ఈ సిరీస్‌లో అద్భుతంగా చూపించారని ప్రకాష్‌రాజ్ పేర్కొన్నారు. ఆర్టిస్టులంతా ఈ కథకు ప్రాణం పోశారని దర్శకుడు పల్నాటి సూర్యప్రతాప్ తెలిపారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967